నమస్తే తెలంగాణ
వనపర్తి
వాతావరణం
గరిష్ఠం 31.0°
కనిష్ఠం 17.4°
బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntwanparthy.com పేజీలు : 16



అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- ప్రజాస్వామ్యంలో పాత్రికేయులది ప్రధానపాత్ర : కలెక్టర్ శ్వేతా మహంతి



- విజయవంతంగా కొనసాగుతున్న నిరంతర విద్యుత్
- నూతన సంవత్సర కానుకగా సరఫరా
- అన్నదాతలకు తప్పిన తిప్పలు
- రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్
- హర్షం వ్యక్తం చేస్తున్న కర్షకులు
- స్వయంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తున్న రైతన్నలు
- తొలి రోజు యథావిధిగా కరెంట్ వినియోగం
- పాలాభిషేకాలు చేస్తున్న రైతన్నలు, నాయకులు



ఆత్మకూరు : సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నిండు సంబురం

..వివరాలు మధ్యపేజీల్లో

" కరెంటు ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వని పరిస్థితి ఉండేది.. కండ్లు కాయలు కాచేలా తెల్లార్లు చేనుకాడనే కాపలా కాసెటోళ్లం.. ఒకేల కరెంటు ఒచ్చినా అప్పడే పోతుండె.. మళ్లా వచ్చే దాంక ఎదురుసూసెటోళ్లం.. పొలానికి నీళ్లు పారీయనీకె సేను కాడనే పొద్దుమూకుతుండె.. చాన సార్లు పురుగులు ముట్టేటివి.. కరెంట్ షాక్‌లు కూడా కొట్టేటియి.. ఇలా మా బాధల్ని గుర్తించిన సీఎం సారు కరెంట్ కష్టాలు లేకుండా చేసిండు.. ఇప్పుడు 24 గంటల కరెంట్ అస్తుంది.. ఎప్పుడు కావలిస్తె గప్పుడు పోయి సేను కాడ నీళ్లు పెట్టుకుంటం.. గిదంతా జేసిన కేసీఆర్ సార్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.." అంటూ రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు..

గత సీమాంధ్ర ప్రభుత్వాల హయాంలో కరెంట్ కష్టాలతో అన్నదాతలు నానా అవస్థలు పడ్డారు. కానీ నేడు అందుకు పూర్తి భిన్నంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల జీవితాల్లో నూతన సంవత్సర కానుకగా సరికొత్త వెలుగులు తీసుకొచ్చింది. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రం అంధకారమవుతుందన్న వారికి చెంపపెట్టులా.. రైతుల బాధలు స్వయంగా తెలిసిన సీఎం కేసీఆర్ నిరంతర విద్యుత్‌కు శ్రీకారం చుట్టి రైతు బాంధవుడిలా నిలిచారు..

- వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి



రైతులను భుజాలపై మోస్తున్న సర్కార్

- 24 గంటల కరెంట్ దేశంలోనే అమోఘం
- సమైక్య రాష్ట్రంలో అనాథలైన ప్రాజెక్టులు
- మొదటి రోజు నుంచే రైతుల కోసం పరితపించిన సీఎం కేసీఆర్
- వచ్చే వానాకాలం నాటికి అన్ని గ్రామాలకు సాగునీరు
- పనులను ఆపడం ఎవరి తరం కాదు
- విలేకరుల సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

16

వ్యవసాయ రంగానికి పెద్దపీట

- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత టీఆర్ఎస్‌దే
- రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్
- రైతు సమన్వయ కమిటీల ద్వారా గిట్టుబాటు ధర
- నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభించండి
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి
- రైతులు, కార్యకర్తలతో సమావేశమైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

06

రైతులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి



Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots\ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots.+n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots(r+1)x^2 + \ldots\ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots\frac{(-1)^r p(p-q)}{r!}\ldots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.+ \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22_{cr} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{cr}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{c_{\frac{n}{2}}}$]

i.e., $22c = 22_{cr}$

$\frac{22^{11}}{2_1}$

$22c_{11} = 22_{cr}$

$[n_{c_r} = n_{c_s}$ *then* $[r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)\frac{-2}{3}$ is valid

Sol: - Given $(2+3x)\frac{-2}{3} = 2\frac{-2}{3}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots. + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots + C_n2^n$

$\therefore C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots..+a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots..+a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots..+a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots..+a_{2n\rightarrow}\ldots\ldots\ldots..(2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots..+a_{2n}\ldots\ldots\ldots(3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots.+a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots.+a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot{}^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^A)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17\text{-}1).2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1}{}^{17})\text{-}2$

$= 17[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \ldots.. + {}^nC_{n-1} 17)]\text{-}2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term $21C_{2r}+3$.Now the coefficient of $(3r+4)^{th}$ term $21C_{3r}+3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots. \ldots\ldots\infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots(1+x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1\frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$

$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} = \frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2nd and 4th terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r a^{n-r} x^x$

2nd term = $T_2 = T_{1+1} = {}^nC_1 a^{(n-1)} x^x = 240$ ....(1)

3rd term = $T_3 = T_{2+1} = {}^nC_2 (a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4th term = $T_4 = T_{3\text{-}1} = {}^nC_3 (a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1} \ldots.(iv).\ \frac{{}^nc_r}{{}^nc_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots.(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots(vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\underset{r=1}{\overset{n}{\epsilon}} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన దృశ్యం

మదనాపురం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకునే 106 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలను స్థానిక నేతల ద్వారా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డెరాములు మాట్లాడుతూ విద్యార్థులు గత సంవత్సరం కంటే పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలనే ఆలోచనతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సొంత ఖర్చులతో విద్యార్థులకు మంగళవారం స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలు మా ద్వారా అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజాసేవకోసం ప్రజలచే ఎన్నుకోబడిన నేత ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఎప్పుడు ముందుండే ఎమ్మెల్యే, గతంలో నిరుద్యోగ యువత కోసం ఉచిత కోచింగ్ సెంటర్‌ను, కొత్తకోటలో పట్టణంలో ఏర్పాటు చేయడాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీటీసీ వెంకట్ నారాయణ, రైతు సంఘం జిల్లా సభ్యులు రవీందర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ హనుమాన్‌రావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, గ్రామాధ్యక్షుడు సత్యంయాదవ్, నాయకులు బాలకృష్ణ, బాలస్వామి, చాంద్‌పాష, బాల్‌రాం, జగదీష్, కుర్మన్న, సాయిలు, తిరుపతయ్య, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


కోటిలింగేశ్వర ఆలయంలో మెట్రోరైలు పైలెట్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మెట్రోరైలు తొలి మహిళా పైలెట్‌కు ఘన సన్మానం

కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ అంతరాయాన్ని నిర్మూలించేందుకు ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మెట్రో రైలు అందులో తొలి మహిళా పైలెట్‌గా ఉన్న బి.వెన్నెల మంగళవారం కోటి లింగేశ్వరదత్తా దేవస్థానానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి స్వామివారికి అభిషేకం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మొదటి సారి ఆలయానికి రావడం పట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెతో పాటు శ్రీరామ ప్రింటర్స్ అధినేత ముక్త శ్రీశైలం ఉన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శేఖరయ్య, అర్చకులు అనిల్, అయ్యప్ప పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో గోపాల్‌పేట విద్యార్థుల ప్రతిభ


రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు

గోపాల్‌పేట : గత నెల 29, 30తేదీలలో షాద్‌నగర్‌లో నిర్వహించిన తెలంగాణ ఎడ్యుకేషనల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యోత్సవ్ రాష్ట్ర స్థాయి పోటీలలో స్థానిక టైనీటోయిస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పోటీలలో పాఠశాల నుంచి 48మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల హెచ్‌ఎం జిల్‌సన్ తెలిపారు. 50 మీటర్ల పరుగు పందెంలో నాలుగవ తరగతికి చెందిన గణేష్ మొదటి బహుమతి, 200 పరుగు పందెంలో 8వ తరగతికి చెందిన నవీన్, గాయిత్రీలు ద్వితీయ బహుమతులు అందుకున్నారు. అదే విధంగా 17మంది విద్యార్థులు తృతీయ బహుమతులను అందుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిని వైస్‌ఎంపీపీ రాజేశ్వరీ, సర్పంచ్ పద్మాబాల్ రాజు, ఎంపీటీసీ సభ్యురాలు సరళమ్మ అభినంధించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రోహిణీప్రియదర్శిని

30 పోలీస్ యాక్ట్

14 రోజులపాటు అమలు

- జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని

వనపర్తి క్రైం : వనపర్తి జిల్లాలో శాంతియుత వాతావరణానికి భంగం కలిగించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిణీప్రియదర్శిని అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జనవరి 22వ తేది వరకు 30 యాక్ట్ అమలులో ఉంటుందని పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించడం, మైకులను వినియోగించడం చట్టవిరుద్ధమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అమాయక ప్రజలకు, ప్రజాస్వామ్య పద్ధతిలో నడుచుకునే వారికి జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటూ పూర్తి స్థాయిలో సహాయపడుతుందని అనాగరిక చర్యలకు, గొడవలకు దిగి వాతావరణాన్ని కలుషితం చేసే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ బలగాల బందోబస్తుతో పాటు ప్రత్యేక పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారాన్ని మీ సమీపంలోని పోలీసులకు వెంటనే అందించాలని ఆమె తెలిపారు.

కేసీఆర్‌ను విమర్శిస్తే ఖబడ్దార్


సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ మండల నాయకులు

కొత్తకోట : సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తే ఖబడ్దార్ అని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనికలు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం కొత్తకోటలో అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు కల్లరా చూస్తూ ప్రజలు అనుభవిస్తున్నారని వాటిని చూసి కూడా ప్రభుత్వంపై బురదజల్లే మాటలు మానుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఏ విధమైన సేవలు చేశారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి మిషన్ కాకతీయ ద్వారా ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలు నీటితో కళకలలాడుతున్నాయన్నారు. 24 గంటల విద్యుత్ ద్వారా రైతు కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు భీంరెడ్డి, చెన్నకేశవరెడ్డి, ప్రశాంత్, బాలనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి, మిషేక్, శ్రీనూజీ, అమ్మపల్లి బాలకృష్ణ, రాములుయాదవ్, కొండరెడ్డి, లతీఫ్, శాంతిరాజ్, శేఖర్‌గౌడ్, పాలెం మోహన్, బాబురెడ్డి, అలీం, ఏసు, వసీం ఉన్నారు.

బీజేపీ మండల బీసీ అధ్యక్షుడికి సన్మానం

వనపర్తి రూరల్ : భారతీయ జనత పార్టీ మండల బీసీ అధ్యక్షుడుగా అశ్విని శ్రీనివాసులు ఎంపిక కావటం పట్ల నాయీబ్రహ్మణ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. బీజేపీలో నాయీబ్రహ్మణాలకు స్థానం కల్పించటం చాలా హర్షనీయమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు చంద్రకుమార్, ప్రధానకార్యదర్శి ఎం.రాజు, వనపర్తి పట్టణ అధ్యక్షుడు అశ్విని రమేష్, మోహన్, నాగరాజు, తీర్మలేష్, మహేష్, పవన్, కుమార్, ఎ.శేఖర్ చక్రపాణి, దనుంజయ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

24గంటల కరెంట్‌తో రైతుల కష్టాలు తీరాయి

- రాష్ట్ర సర్పంచుల సంఘం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి

వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నిర్ణయంతో సాగుకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందజేయడంతో రైతుల కష్టాలు తీరానున్నయని రాష్ట్ర సర్పంచుల సంఘం కన్వీనర్ పురుషోత్తంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని మెంటేపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుకోసం ప్రజలకిచ్చిన వాగ్ధానాలలో కేసీఆర్ ఒక్కటిగా నేరవేరుస్తూ వస్తున్నారన్నారు. రైతుల సమస్యలు తెలిసిన కేసీఆర్ వారికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత కరెంటును అందజేస్తున్న మహోనోత్తమైన వ్యక్తిఅని కొనియాడారు. రైతుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సీఎంకు రాష్ట్రంలో రైతన్నలు అండగా ఉంటారని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. జిల్లాలోనే మన గ్రామ పంచాయతీని అదర్శగ్రామ పంచాయతీగా చేసుకొనేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే అది సాధ్యం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన సీఎం కేసీఆర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఎంపీటీసీ మణ్యం, కార్యదర్శి రాజు, వార్డుమెంబర్లు, కమిటీ సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడి మహోత్సవం


ఇరుముడి పూజా మహోత్సవం నిర్వహిస్తున్న గురుస్వాములు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ: పట్టణంలో ఇరుముడి పూజా మహోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక బాలబ్రహ్మేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో అయ్యప్ప మాలధారణ స్వాముల సన్నిధానంలో జరిగిన ఈ మహోత్సవం పట్టణ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ సామాజికవెత్త గాడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దంపతులిద్దరూ ఇరుముడి పూజా మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వాములు గోవర్ధన్, అనిల్, సంతోష్ కుమార్ తదితరులు ఇరుముడి పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 41రోజుల పాటు స్వామి సన్నిధానంలో మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు మంగళవారం రోజున శబరిమలకు తరలివెళ్లారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ఇరుముడి మహోత్సవంలో పాల్గొని స్వామిని కొలిచారు. కార్యక్రమంలో మాలధారణ చేసిన స్వాములు, వారి కుటుంబీకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

పెబ్బేరు

ntnews.com ntwanparthy.com

సాయిత్రీబాయి పూలే

వాల్‌పోస్టర్ విడుదల

పాన్‌గల్ : ఈనెల 4న కొల్లాపూర్ పట్టణం మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంట లకు నిర్వహించనున్న సాయిత్రీబాయి పూలే జయంతిని విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ నవనిర్మాణ వేదిక ఆధ్వర్యంలో మంగ ళవారం మండలకేంద్రంలోని బస్టాండ్‌లో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నవ నిర్మాణ వేదిక జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌యా దవ్ మాట్లాడుతూ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోద ండరాం, జస్టిస్ చంద్రకుమార్, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అధికసం ఖ్యలో విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయు లు, ప్రజాసంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మధు, కురుమూర్తి, నర సింహ, ఖాజా, ఇబ్రహీం పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు

పాన్‌గల్ : ఉమ్మడి పాన్‌గల్ మండలం గోపల్ దిన్నె గ్రామంలో నిర్వహించనున్న ఎంపీటీసీ అభ్యర్థి ఉప ఎన్నికకు మంగళవారం టీడీపీ నుంచి కురుమూర్తి నామినేషన్ వేసినట్లు ఎన్నికల అధి కారి ఆంజనేయులు తెలిపారు. కాగా ఇప్పటివరకు కాంగ్రెస్, టీఆర్ఎస్, టీడీపీ నుంచి ఒక్కొక్కరి చొప్పున నామిషన్ దాఖలు చేశారని తెలిపారు.

పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్ : మండలంలోని మాందాపూర్ గ్రామంలో పం చాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవా రం పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ఉపాధ్యాయుల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థు లను సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపా ధ్యాయుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీ యూటీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, అసోసియేట్ అధ్యక్షుడు పి.కృష్ణయ్య, సంఘం నాయకులు జయంత్‌రెడ్డి, బండిశ్రీను, శివశం కర్, మనోహర్, మద్దిలేటి, రాములు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల : మండలంలోని తూంకుంట గ్రామంలో చౌడే శ్వరి దేవాలయ ఆవరణంలో తొగట వీరక్షత్రియ సేవా సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను టీఆర్ఎస్ మండల నాయకుడు మదన్‌మోహన్ రావు ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో తొగట వీరక్షత్రియ సేవా సంఘం గ్రామాధ్యక్షుడు రంగన్న, సభ్యులు బాలస్వామి, శ్రీనివాసులు, వెంకటేష్, రమేష్, సత్యనారాయణ, బాల స్వామి, వెంకటయ్య, పెద్ద బాలీశ్వరయ్య, చంద్రన్న, రాము పాల్గొన్నారు.



తూంకుంటలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న చందన్ గౌడ్

గ్రామాభివృద్ధిపై శిక్షణ

చిన్నంబావి : మండలంలోని పెద్దదగడ గ్రామంలో సర్పంచ్ ప్రభావత మ్మ అధ్యక్షతన మంళవారం గ్రామజ్యోతి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు స్వచ్ఛ భారత్, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మా ణం, ఆరోగ్యం, విద్యుత్ ఆదా, నగదు రహిత వ్యక్తిగత పరిశుభ్రతలపై శిక్షణ ఇచ్చినట్లు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ చందన్‌గౌడ్ తెలి పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోహర్‌గౌడ్, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలు



మరుగుదొడ్డు నిర్మించిన దృశ్యం

చిన్నంబావి : మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటి ముందు వ్యక్తి గత మరుగుదొడ్లను నిర్మించే కార్యక్రమాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ చూపి మండ లంలోని అన్ని గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేందుకు ఆయా గ్రామాల సర్పంచ్‌లకు సూచించడంతో అధికారులు, ప్రజాప్రతి నిధులు కలిసి మరుగుదొడ్డి లేని వారికి మరుగుదొడ్డి నిర్మించేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని పెద్దదగడ, కాలూరు, వెలటూరు, చెల్లెపాడు గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లు పూర్తి కావడంతో ఆ గ్రామాల మాదిరిగానే మిగిలిన గ్రామాలైన దగడపల్లి, లక్ష్మీపల్లి, బెక్కెం, కొప్పునూరు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతు న్నాయి. జనవరి 26వరకు ప్రతి గ్రామాల్లో మరుగుదొడ్డి నిర్మించి స్వచ్ఛ గ్రామంగా ప్రకటించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.



ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చెత్తా చెదారాన్ని తొలగిస్తున్న దృశ్యం

నేడు సర్వసభ్య సమావేశం

- హాజరుకానున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా తదితర అభివృద్ధి పనులపై మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వ హించనున్న ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతున్నట్లు ఎంపీపీ లావణ్య ప్రసాద్ యాదవ్ మంగళవారం తెలిపారు. దీంతో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రతను పాటిస్తూ టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసే పనిలో అధికా రులు నిమగ్నమయ్యారు.

ఉమ్మడి మండలానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పూర్తి స్థాయి సమాచారంతో సమయపాలన పాటించి సమావేశానికి హాజరుకావాలని ఎంపీపీ లావణ్య తెలిపారు.

వ్యవసాయానికి నిరంతర విద్యుత్

- టీఆర్ఎస్ మండల నాయకుడు సుదర్శన్ రెడ్డి

వీపనగండ్ల : రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయా నికి నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేయడంతో ప్రభుత్వ ఉద్యోగుల వలే సమయ పాలనతో పొలం పనులకు వెళ్లి, అవసరమైన మేర విద్యుత్‌ను వినియోగించుకొని పంటలకు నీటిని పారించుకునే అవకాశం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు చరిత్రలో నిలి చిపోతుంది. తక్కువ భూమి కలిగిన పేద రైతులు సమయపాలనతో వ్యవ సాయం పనులు చేసుకొని మరో అదనపు పని చేసుకోవచ్చు. అదేవి ధంగా భూమి ఎక్కువగా ఉన్న రైతులు సాగు విస్తీర్ణాన్ని పెంచుకునే అవ కాశం ఉంటుంది. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకొని సాధారణ స్టాట ర్లను వినియోగించుకొని అవసరమైన మేర నీటిని వాడుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం కృషి వలన రైతుల వద్దకు విద్యుత్‌ను తీసుకురావడం అభినం దనీయమని అన్నారు.

ప్రభుత్వానికి రైతులు రుణపడి ఉంటారు

- టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌సాగర్

పాన్‌గల్ : రైతులకు 24గంటల కరెంట్ సరఫరా చేయడం పట్ల రైతు లు సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌సాగర్ అన్నారు. వ్యవసాయానికి కాల్వల ద్వారా పు ష్కలంగా సాగునీరు రావడంతోపాటు 24గంటల కరెంట్ ఇవ్వడంవల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో అసాధ్యం అను కున్న 24గంటల విద్యుత్‌ను సుసాధ్యం చేసిన సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.

నాటిన మొక్కలను కాపాడుకుందాం



మొక్కకు నీళ్లు పోస్తున్న దృశ్యం

వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరిత హారం పథకంలో భాగంగా నాటిన మొక్కలకు నీరు పోసి కాపాడుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని గోవర్ధనగిరి పంచాయతీ కార్యదర్శి రవి అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి ఉన్నత పాఠశాలలో నాటిన మొక్కలకు మంగళవారం నీరు పోశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

పెబ్బేరు, నమస్తే తెలంగాణ : మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో వార్డు సభ్యు రాలు అక్కమ్మ విద్యార్థులతో కలిసి నూతన సంవ త్సర సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళ వారం కేక్ కట్ చేశారు. అనంతరం అక్కమ్మ మాట్లాడుతూ ప్రాథమిక దశ లోనే విద్యార్థులకు చక్కని విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక రకాల వసతులు కల్పిస్తూ ఉచిత విద్యను అందు బాటులోకి తెచ్చిందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు

పెబ్బేరు రూరల్ : నిత్యం ఇసుక రవాణా చేసే ఓ ట్రాక్టరు మంగళవారం సాయంత్రం అజాగ్రత్తగా వస్తూ బైకుపై వెళుతున్న యువకుడిని ఢీకొట్టిన సం ఘటన పెబ్బేరు మండలం రాంపురంలో చోటు చేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా పుటాన్‌పల్లి నుంచి కొత్తకోట మండలం రామకృష్ణాపురనికి బైకు వెళుతున్న యువకుడిని, కొత్తకోట రోడ్డులో రాంపు రం నుంచి జాతీయ రహదారిపై వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టింది.

దీంతో ఆ యువకుడి తీవ్రగాయాలపాలై ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. వెంటనే అతడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.

ఈ పాస్ యంత్రాలను ప్రారంభించిన అధికారులు

అమరచింత : మండల కేంద్రంలోని రేషన్ దుకా ణంలో మంగళవారం సాయంత్రం రెవెన్యూ అధి కారులు రేషన్ దుకాణాల్లో ఈ పాస్ యంత్రాలను ప్రారంభించారు. ఈ పాస్ యంత్రాల వల్ల లబ్ధిదా రుడికి అక్రమాలకు తావులేకుండా సరుకులు అం దుతాయని జిల్లా ఇన్‌చార్జి రాజ్‌కుమార్ తెలిపారు. ఇక నుంచి రేషన్‌బియ్యాన్ని ఎలక్ట్రానిక్ కాంటాల మీద తూకం చేసి సరఫరా చేయాలని డీలర్లను ఆదే శించారు. ఈ పాస్ యంత్రాల ద్వారా కుటుంబస భ్యుల్లో ఎవరోఒకరు తమ వేలిముద్రల ద్వారా సరి పొల్లుకుని రేషన్ సరుకులను తీసుకువెళ్లాలని అన్నారు. ఈపాస్ యంత్రాల ద్వారా మంగళవారం నుంచి రేషన్‌డీలర్లు సరుకులను పంపిణీ చేయడం ప్రారంభించారు. కార్యక్రమంలో జూనియర్ అసి స్టెంట్ శ్రీనివాసులు రేషన్ డీలర్లు భక్తరాజు, ఆదాం, కృష్ణయ్య, శాంతన్న, నరేశ్, డీలర్లు పాల్గొన్నారు.

అయ్యవారిపల్లి, వెల్గొండ గ్రామాల్లో గ్రామసభలు

చిన్నంబావి : మండలంలోని అయ్యవారిపల్లి, వెల్గొండ గ్రామాల్లో అధికారులు మంగళవారం ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. అయ్యవారిపల్లి గ్రామంలో సర్పంచ్ తిరు పతయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ముందు మరుగుదొడ్డి నిర్మించు కోవాలని, మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు ప్రభుత్వమే రింగులు, ఇసు క, సిమెంట్, డోర్లు, ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మరుగుదొడ్డి లేనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నా రు. స్వచ్ఛ గ్రామం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరా రు. గ్రామంలో తమ ఇంటి ముందు చెత్తను వేయకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్త సేకరణ రిక్షాల్లో వేయాలన్నారు. అదేవిధంగా వెల్గొ ండ గ్రామంలో సర్పంచ్ వసంత లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మల్లయ్య, రమేష్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇంద్రారెడ్డి, ఆయా గ్రామాల అం గన్‌వాడీలు, నర్సులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామసభలు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామాభివృద్ధి కోసం పలు తీర్మానాలు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : ఆత్మకూరు పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని పట్టణ పాలకవర్గం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచ్ గంగాధర్ గౌడ్ నేతృత్వంలో ఆత్మకూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలంటూ తీర్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేయనున్న పరిస్థితుల్లో ఆత్మకూరుకు మున్సిపాలిటీగా అన్ని అర్హతలు ఉన్నాయంటూ పేర్కొన్నారు. ఇప్పటికే ఆత్మకూరు అన్ని విధాలుగా నష్టపోయిన తరుణంలో ఆత్మకూరుకు నగర పంచాయతీ హోదా కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని పట్టణ సర్పంచ్ మొగిళి గంగాధర్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వెంకటనర్సింహారావు, లావణ్యగౌడ్, ఉప సర్పంచ్ సౌజన్యగంగాధర్, ఈవో హుసెన్నప్ప, వార్డుసభ్యులు, రైతులు పాల్గొన్నారు.


గ్రామసభనుద్దేశించి ప్రసంగిస్తున్న సర్పంచ్ గంగాధర్‌గౌడ్

మదనాపురంలో..

మదనాపురం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం సర్పంచ్ భాగ్యమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై గ్రామస్తులు చర్చించి పలు తీర్మానాలు చేశారు. నగదు రహిత గ్రామంగా మారుటకు గ్రామస్తులకు, గ్రామ పంచాయతీ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ సెక్రటరీ విజయ్ మాట్లాడుతూ తీర్మానాలను సభలో చదివి వినిపించారు. గ్రామంలో దేవాలయ వీదిలో మురుగు కాల్వ పూర్తిగా ధ్వంసం అయ్యిందని అలాగే బీసీ కాలనీలో, ఎస్సీ కాలనీలో మురుగు కాల్వల పునఃనిర్మాణం చేపట్టేందుకు తీర్మానించడం జరిగిందన్నారు. మండల కేంద్రానికి ప్రాథమిక ఆరోగ్యా ఉప కేంద్రాలు రెండు మంజూరు అయ్యాయని తెలిపారు. వాటి నిర్మాణాన్ని (1) దేవాలయం వీదిలోని బందర్‌దొడ్డిలో, (2) బీసీ కాలనీలో పశు వైద్యశాల ప్రక్కన ఖాళీ స్థలంలో నిర్మించుటకు తీర్మానించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్‌నారాయణ, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డెరాములు, రైతు సంఘం జిల్లా సభ్యులు రవీందర్‌రెడ్డి, గ్రామ కోఆర్డినేటర్ రంగన్న, టీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు సత్యంయాదవ్, మైనార్టీ మండలాధ్యక్షుడు చాంద్‌పాషా, బాలకృష్ణ, మాజీ సర్పంచ్ వేమన్న, వార్డుమెంబర్ బాలస్వామి, చిక్‌పీటర్, కుర్మన్న, జగదీష్, వడ్లశేఖర్, సాయిలు, గంగాదర్, రాములు, అమీర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో
రాష్ట్ర స్థాయికి ఎంపికైన సువర్ణరాణి

అమరచింత : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు రెండు నెలల కిందట ఆత్మకూర్‌లో నిర్వహించిన ఇండియన్ టాలెంట్ టెస్ట్‌లో మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని సువర్ణరాణి జిల్లా స్థాయిలో ప్రతి భ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. అమరచింత పట్టణ మహిపాల్, అరుణ దంపతులకు చెందిన సువర్ణరాణి ఆత్మకూర్‌లోని ఎంవీ రామన్ పాఠశాలలో 4వ తరగతి చదువుతుంది. రెండు నెలల కిందట ఇండియన్ టాలెంట్ టెస్ట్ సైన్స్ విభాగంలో పాల్గొన్ని జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి, ఫ్రిబవరిలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.శ్రీదర్‌గౌడ్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైన విద్యార్థి సువర్ణరాణి ని పలువురు రాజకీయ ప్రముఖులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రజలు అభినందించారు.


సువర్ణరాణి

ర్యాంకర్స్ కోచింగ్ క్యాలెండర్ విడుదల


అమరచింత : మండల కేంద్రంలోని డీఎంఆర్ఎం పాఠశాలలో మంగళవారం ర్యాంకర్స్ కోచింగ్ సెంటర్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను హెచ్ఎం బాలస్వామి, కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వెంకటేష్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ 13 సంవత్సరం కిందట కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించి దిగ్విజయంగా నడుపుతున్నామన్నారు. తమ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన దాదాపు 250 మంది విద్యార్థులు గురుకుల, నవోదయకు ఎంపికైయ్యారని తెలిపారు. పేద విద్యార్థులకు తమ కోచింగ్ సెంటర్‌లో ఫీజులో రాయితి కల్పించి వారి బంగారు భవిష్యత్‌కు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య క్యాలెండర్ ఆవిష్కరించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్, కృష్ణయ్య, రాకేష్ పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై
చర్యలు తీసుకోవాలని వినతి

అమరచింత : పట్టణ శివారులోని మూడు ఎకరాల భూమిని ఎలాంటి ఆధారాలు లేకుండా ఇతరుల పేర్లను ఆర్‌వోఆర్‌లో నమోదు చేశారని, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని మండల కేంద్రానికి చెందిన ము నెప్ప మంగళవారం తహసీల్దార్ పాండు నాయక్ వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 593 లో తమకు చెందిన మూడు ఎకరాల భూ మి అమరచింతకు చెందిన నాగప్ప అనే వ్యక్తిపై ఆర్‌వోఆర్‌లో నమోదు చేయడం సరికాదన్నారు. అందుకు బాధ్యులైన వారిని విచారించి వెంటనే ఆర్‌వోఆర్‌ను రద్దు చేయాలన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ కేసు ఆర్డీవోతో పెండింగ్‌లో ఉందని తమకు తెలియకుండా ఆర్‌వోఆర్‌లో పేర్లు నమోదు చేసుకోవడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ విగ్రహాన్ని
ధ్వంసం చేసినవారిని శిక్షించాలి

మదనాపురం : అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని శిక్షించాలని అంబేద్కర్ యూత్ సభ్యులు అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సింధూజను కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ అంబేద్కర్ జాతికి ఎంతోమేలు చేశారని, అలాంటి విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి వారికి చేతులెలా వచ్చాయని మండిపడ్డారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి శిక్షించాలని తహసీల్దార్ సింధూజను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సురేష్, శివరాములు, అక్షయ్, సత్యనారాయణ, నాగేందర్ పాల్గొన్నారు.



తహసీల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొత్తకోటలో
ఆరుగురి ఇండ్లలో చోరీ

కొత్తకోట : కొత్తకోటలో కొన్ని రోజులుగా వరుసగా దొంగతనాలు కలకలం రేపుతుంది. ఆదమరిచి నిద్రపోయిన, ఇంటికి తాళం వేసివున్న ఆ ఇంట్లో దొంగలు పడాల్సిందే. అదేరీతిలో సోమవారం అర్థరాత్రి పట్టణంలో ఆరుగురి ఇండ్లలో దొంగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. రాములు, నాగరాజు, సునీల్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, వెంకటేష్, పాష, మన్నెంకొండ ఇండ్లలో అర్ధరాత్రి తాళాలు విరుగగొట్టి ఇండ్లలోకి చొరబడి గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం విషయం తెలుసుకున్న పోలీసులు చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు. అన్ని ఇండ్లలో కలిపి రూ.25వేలు, 4 తులాల బంగారును దోచుకెళ్లినట్లు పోలీసులు నిర్ధారించారు. సంఘటన స్థలంలో క్లూస్ టీమ్స్‌ను తెప్పించి తనిఖీలు చేపట్టారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రవికాంత రావు తెలిపారు.

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని కలిసిన మహిళలు


ఎమ్మెల్యే ఆలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

కొత్తకోట : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఎంపీపీ గుంతమౌనిక ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా మహిళలు కలిసారు. అనంతరం ఎమ్మెల్యే ఆలకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని రామనంతపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ శాంతమ్మ కుమారుడు టీఆర్‌ఎస్ నేత పరుశరాం, వార్డు మెంబర్ శివుడు అన్నసాగర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పంట పొలాలను కాపాడాలని
తహసీల్దార్‌కు వినతి

మదనాపురం : మండల కేంద్రంలో పందుల బెడద ఎక్కువైందని మంగళవారం సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీటీసీ వెంకట్‌నారాయణ ఆధ్వర్యంలో రైతులు తహసీల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ పొలాలలో వరి, వేరుశనగ పంటలను నాశనం చేస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పందులు గ్రామంలో ఇండ్లలోకి చొరబడి తినుబండారాలను ధ్వంసం చేస్తున్నాయని తహసీల్దార్ సింధూజకు చెప్పారు. సరళాసాగర్ ప్రాజెక్టు ద్వారా మూడు రోజులుగా నీరు వస్తున్నా తుకాలు పోయడానికి జంకుతున్నామని వివరించారు. వెంటనే స్పందించి పందుల బారి నుంచి తమ పొలాలను రక్షించాలని తహసీల్దార్‌ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆమె పందుల యజమానులను పిలిపించి పందులను ఒకేచోట పెంచుకునే విధంగా వారికి ఆదేశాలు జారిచేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీటీసీ వెంకట్‌నారాయణ, రైతులు రవీందర్‌రెడ్డి, బాలకృష్ణ, బాల్‌రాం, హనుమాన్‌రావు, తుప్పలన్న, కొండన్న, రాధకృష్ణ, పంచాయతీ సెక్రటరీ విజయ్, వీఆర్‌వో వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో
బాలామృతం పంపిణీ

మదనాపురం : మండలంలోని తిర్మలాయపల్లి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో(ఎన్‌హెచ్‌ఈడీ) కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ శారద, ఎంపీటీసీ సుజాతలు హాజరయ్యారు. అనంతరం బాలింతలకు, గర్భిణులకు చిన్నారులకు బాలామృతం, గుడ్లు అందజేశారు. 7నెలల నుంచి 3సం॥ల చిన్నారుల బరువును కొలిచారు. అనంతరం గర్భిణులకు ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవించే విధంగా వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మ, కార్యకర్తలు భాగ్య, సుభాషిని, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అనాథల మధ్య
కానిస్టేబుల్ జన్మదిన వేడుకలు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : అనాథపిల్లల నడుమ గడిపి పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్న కానిస్టేబుల్. ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బొడ్డుపల్లి శ్రీనివాసులు తన జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం అనాథశరణాలయంలో గడిపాడు. ఈ సందర్భంగా అనాథపిల్లలకు కుటుంబసభ్యుల సహాయంతో 50 కిలోల బియ్యం, రూ. 500లను వితరణ చేశాడు. అనాథశరణాలయం నిర్వాహకులు ఆయనను అభినందించారు.

శ్మశాన వాటికలో మౌలిక వసతుల పరిశీలన

కొత్తకోట : పట్టణ కేంద్రంలోని హిందు శ్మశాన వాటికలో మంగళవారం ఎపీడీ మంజుల మౌలిక వసతులను పరిశీలించారు. ఇటీవల శ్మశాన వాటికలో మౌలిక వసతుల కోసం నిధులు మంజూరయ్యాయని అట్టి నిధులతో నాణ్యవంతమైన పనులు చేపట్టేందుకు అందులో చేపడుతున్న నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. నాణ్యవంతంగా పనులు చేపట్టి డిజిటల్ మాదిరిలో నిర్మాణ పనులు చేస్తుండడపట్ల సంతోషం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు అన్ని వసతులతో కూడిన శ్మశానవాటికను ఏర్పాటు చేయాలని ఏపీడీ కోరారు. వీరితో పాటు టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, వార్డు మెంబర్ వెంకటన్నగౌడ్, హనుమంత్‌యాదవ్ పాల్గొన్నారు.


శ్మశానవాటికలో మౌలిక వసతులను పరిశీలిస్తున్న ఏపీడీ మంజుల

నేడు సావిత్రీబాయి పూలే జయంతి

అమరచింత : జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలను నేడు జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ కమిటీల సభ్యులు, మహిళ ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఆశ కార్యకర్తలపై పని భారాన్ని తగ్గించాలి

కొత్తకోట : ఆశ కార్యకర్తలపై పని భారాన్ని తగ్గించాలని ఆశ వర్కర్ల జిల్లా ఉపాధ్యక్షురాలు జె. భాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఆశ వర్కర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఆశ కార్యకర్తకు హెల్త్‌కార్డు, యూనిఫాంలు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఆశాలపై రోజురోజుకు పనిభారం కల్గిస్తున్నారని తగ్గించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, మండల అధ్యక్షురాలు మంజుల, సంతోష, పుష్ప , గీత, స్వాతి, రజిత, భాగ్యమ్మ, అలివేల, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆశ కార్యకర్త

బాధితుడిని పరామర్శించిన నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నమస్తే తెలంగాణ : హైదరాబాద్ లోని కిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న పెబ్బేరు ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్‌ను మంగళవారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. డిసెంబర్31 తేదీన కొందరు వ్యక్తులు అతనిపై దాడిచేయడం వల్ల తీవ్రంగా గాయపడ్డారని, చికిత్స నిమిత్తం వెంటనే అతన్ని కిమ్స్ దవాఖానకు తరలించారు. ఈవిషయం తెలుసుకున్న నిరంజన్‌రెడ్డి దవాఖానకు వెళ్లి బాధితున్ని పరామర్శించారు. అనంతరం అతని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్‌లను అడిగితెలుసుకున్నాడు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను సూచించారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు హరిశంకర్, చెలిమిల్ల సర్పంచ్ రామన్‌గౌడ్, యువనాయకులు అరుణ్‌యాదవ్, రమేష్‌నాయుడు, తదిత రులు ఉన్నారు.



చికిత్స పొందుతున్న ఎంపీటీసీని పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

నేడు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

-విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, రంగోళి పోటీలు



మాట్లాడుతున్న నగేష్‌చంద్ర

వనపర్తి విద్యావిభాగం : భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని మెట్టుపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎంఎస్‌సీ ఎడ్యూకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్నట్లు సోసైటి యాజమాన్య కార్యదర్శి నగేష్‌చంద్ర, కోశాధికారి ఉషారాణిలు తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు ఉపన్యాస, వ్యాచరచన, రంగోళి తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జయంతి వేడుకలకు కలెక్టర్ శ్వేతామహంతి, ప్రత్యేక అతిథులుగా ప్రొఫెసర్ వెంకటాచలం, పాలమూరు రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి, పరీక్షల నిర్వహణ అధికారి గిరిజ, ఇంటర్ విద్యాధికారి సింహాయ్య, డీఈవో సుశీందర్‌రావులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు.

వ్యవసాయరంగానికి పెద్దపీట

- రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా
- రైతు సమన్వయకమిటీల ద్వారా గిట్టుబాటు ధర
- నూతన శాస్త్రీయమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి
- పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్: రాష్ట్రంలో 80శాతం ప్రజలు వ్యవసాయ రంగంపైనే అధారపడి జీవిస్తున్న నేపథ్యంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగానికి బడ్జెట్‌లో అధికనిధులను కేటాయించి అమలుపరుస్తున్నదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని చింతకుంట గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియమకాలతో పాటు తెలంగాణ అస్థిత్వం కోసం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, అ లక్ష్యాన్ని సాకారం చేసుకునేందుకే సీఎం కేసీఆర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని తెలిపారు. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో ఆశించిన ఫలితాలను తీసుకవచ్చేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రైతుల కు 24గంటల విద్యుత్ అందించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన మహా అద్భుత విజయమని పేర్కొన్నారు. విద్యుత్ విషయంలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే చెందుతుందన్నారు.

శాస్త్రీయమైన పద్ధతులను అవలంభించాలి

రైతులు ప్రతిఏడాది సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులనే కాకుండా శాస్త్రీయమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించాలని కోరారు. గతంలో ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు అవగాహన రాహిత్యంతో రైతులు సాంప్రదాయ పద్ధతుల ద్వారా సాగుచేయడం, సరైన పంటలు పండక పోవడం, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి అనేక సమస్యలు ఉండేవని, ప్రస్తుతం అలాంటి సమస్యే లేదన్నారు. పండించిన పంటలకు రైతుసమితీల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయం దండుగ అనే రోజులు పోయి వ్యవసాయం అంటే పండుగ అనే రోజులు వచ్చాయని తెలిపారు. రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ పథకాలను అవలంభిస్తుందని తెలిపారు. అదేవిధంగా మాందాపూర్ గ్రామ సమీపంలో వేరుశనగ పంటను కోతపెడుతున్న కూలీల చెంతకు వెళ్లి వారితో ముచ్చటించారు. సాగునీటి రాకతో వ్యవసాయ రైతులకే కాకుండా వ్యవసాయ కూలీలకు చేతి వృత్తుల వారికి ఉపాధి కలిగిందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చదివించకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో క్వాలీపైడ్ ఉపా ధ్యాయులు ఉండడంచేత విద్యాప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదించాలని కోరారు.పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా విద్యార్థులకు తగిన వాతావరణం కల్పించాలని, ప్రధానంగా వార్తా పత్రికలను చదివించడం, టీవీల్లో చర్చాగోస్టులను వినిపించడం వంటి కార్యక్రమాలతో విద్యార్థులను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపించవద్దని, ఉదయం, సాయంత్రం వేళలలో విద్యార్థులకు ట్యూషన్ చెప్పించాలని అందుకు అయ్యే ఖర్చును తాను భరిస్తానని హామీ ఇచ్చారు. మెరుగైన సమాజంకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అందులో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రవి, నాయకులు తిరుపతయ్యసాగర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గోవర్ధన్‌సాగర్, స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య, సర్పంచులు జయరాములు సాగర్, కృష్ణయ్య, మహేశ్‌నాయుడు, ఎంపీటీసీ కిరణ్‌కుమార్‌గౌడ్, జనార్ధన్‌గౌడ్, రాంచందర్ రావు, వీరసాగర్ పాల్గొన్నారు.

త్వరితగతిన నివేదికలు అందజేయాలి

- సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సుశీందర్‌రావు

వనపర్తి విద్యావిభాగం : విద్యార్థుల సామార్థ్యాలను అంచనా వేసేందుకు నిర్వహించే మూల్యాంకనం, యూడైస్, స్వచ్ఛ పాఠశాలల నివేదికలను ఎప్పటికప్పుడు త్వరితగతిన అందజేయాలని ఎంఈవో, హెచ్‌ఎంలు, ఎమ్ఐఎస్ కో-ఆర్డినేటర్లు, సీర్పీలకు జిల్లా విద్యాధికారి సూచించారు. మంగళవారం డీఈవో కార్యాలయంలో వివిధ కార్యక్రమాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందశాతం యూడైస్ నమోదు, ఆన్‌లైన్‌లో స్వచ్ఛ పాఠశాలల నమోదు, అదేవిధంగా వార్షిక పరీక్షల నివేదికను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కాగా ఇటీవల నిర్వహించిన ఎఫ్-1, ఎఫ్-2, ఎస్ఏ-1 తదితర ముల్యాంకానాల నిర్వహణపై మార్కుల జాబితాను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. వాటి ఆధారంగా ఇప్పటి వరకు ఆయా మండ లాల ప్రగతి వీపనగండ్ల మండలంలోని 32 పాఠశాలలకు గాను 1647 విద్యార్థులకు గాను 78.7 శాతం, పాన్‌గల్ మండలంలో 46 పాఠశాలలకు గాను 5340 మంది విద్యార్థులకు గాను 59.30 శాతం, అమరచింత 24 పాఠశాలలకు గాను 3534 మంది విద్యార్థులకు గాను 54.24 శాతం, చిన్నంబావి 28 పాఠశాలలకు గాను 2588 మంది విద్యార్థులకు గాను 48.70 శాతం, పెద్దమందడి 38 పాఠశాలలకు గాను 4659 విద్యార్థులకు గాను 41.17 శాతం, ఆత్మకూర్ 37 పాఠశాలలకు 8381 మంది విద్యార్థులకు గాను 30.04 శాతం, ఖిల్లాఘణపురం 35 పాఠశాలలకు గాను 5633 మంది విద్యార్థులకు గాను 19.22 శాతం, గోపాల్‌పేట 6 పాఠశాలలకు గాను 4703 విద్యార్థులకు 12.48 శాతం, పెబ్బేర్ 25 పాఠశాలలకు గాను 8385 విద్యార్థులు 11.54శాతం, మదనాపురం 16 పాఠశాలల్లో 3384 మంది విద్యార్థులకు గాను 9.40 శాతం, కొత్తకోట 36 పాఠశాలలకు గాను 9863 మంది విద్యార్థులు 8.18 శాతం, శ్రీరంగాపురం 6 పాఠశాలలకు గాను 1951 మంది విద్యార్థులు 3.74 శాతం ఉత్తీర్ణత సాధించగా వనపర్తి రెండు పాఠశాలల్లో 20755 మంది విద్యార్థులకు గాను 0.66, రేవల్లి మండలంలో 2656 మంది విద్యార్థులకు గాను ఎలాంటి ఉత్తీర్ణత శాతాన్ని ఆన్‌లైన్ నమోదును చేయకపోవడంపట్ల డీఈవో నిర్లక్ష్యం వహించిన ఎంఈవో, హెచ్‌ఎంలపై అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా బడి పిల్లల నమోదు, కలెక్టర్ తన నిధులు వెచ్చించి వందే మాతరం పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కనీస సామార్థ్యాల నిర్వహణపై ఉపాధ్యాయుల ముల్యాంకనంతో పాటు సీఆర్పీల ద్వారా ప్రత్యేకంగా ముల్యాంకనం చేయించారు. వాటిపై వచ్చిన ఫలితాలపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. తక్షణమే ఎప్పటికప్పుడు పనులు నిర్వహించాలని ఆయన ఆయా మండలాల ఎంఈవోకు, ఎమ్ఐఎస్ కో-ఆర్డినేటర్లకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పీఏఎంవో అధికారి గణేష్, ఎంఈవోలు లక్ష్మణ్‌నాయక్, ఫయాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు

అచ్చంపేట టౌన్ : అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ స్మారక అంతర్ రాష్ట్ర క్రికెట్ టౌర్నమెంట్ బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహాగౌడ్, ఉపాధ్యక్షుడు మంజూర్ ఒక ప్రకటనలో తెలిపారు. విజేతగా నిలిచే జట్టుకు రూ.లక్షతో పాటు, ట్రోఫీని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అందజేయనుండగా, రన్నర్‌గా నిలిచిన జట్టుకు అచ్చంపేట నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం రూ.50వేల ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీని అందజేయన్నుట్లు తెలిపారు.

17. సర్కారియా కమిషన్

- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం

- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి

- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం

- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం

- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు

- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?

- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?

- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు

- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్

- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం

- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం

- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు

- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?

1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?

- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్

- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?

- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు

- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పనిచేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?

1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు

- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?

- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?

1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
3) శాసనసభను రద్దుచేయడం
4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ

- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసంబంధ అధికారాలు ఏవేనా రెండు రాయండి.

1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి

- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?


1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?

- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?

- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.



ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా

2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్

- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు

- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?

1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?

1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
4) 1/12వ వంతు పట్టభద్రులు
5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?

- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి.
  ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా

- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా

- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు

- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి..



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల నిరంతర విద్యుత్ కేసీఆర్ ప్రభుత్వానికి కీర్తి తీసుకువచ్చాయి. రైతును రాజుగా చేసేందుకు నిరంతర విద్యుత్‌ను ఇవ్వడం హర్షించదగ్గ విషయం. ఈ ఏడాది నుంచి రైతుల పెట్టుబడి కోసం ఎకరాకు రూ.4 వేలు ఇవ్వడం సాహసోపేతమైన నిర్ణయం. కేసీఆర్ పాలన అద్భుతంగా ఉంది.

- వామన్‌గౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, కొత్తకోట

కలలను సాకారం చేసిన సీఎం..



సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేస్తూ రైతన్న కలలను సాకారం చేస్తున్నారు. రైతు పక్షపాతిగా ఉంటున్న సీఎం రుణం ఎప్పటికీ మరువలేనిది. రైతుకు నిరంతర కరెంట్ ఇచ్చి ఘనత సీఎంకే దక్కుతుంది. రాష్ట్రం ఏర్పడిన మొదటి నెల నుంచే 9 గంటల కరెంట్ ఇచ్చి రైతన్నకు ఇబ్బందులను దూరం చేశాడు. ఇప్పుడు ఇంకా ముందుకు వస్తూ 24 గంటల కరెంట్‌ను ఇవ్వడం గర్వించదగ్గ విషయం. నిరంతర విద్యుత్ ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు, కృషి చేసిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

- మేగారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, పెద్దమందడి

నిరంతర విద్యుత్ సీఎంతోనే సాధ్యం..



రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించడం సంతోషంగా ఉంది. ఇది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సాధ్యం. గత సీమాంధ్ర పాలనలో తెలంగాణ రైతులు చాలా నష్టపోయరు. గతంలో కరెంట్ కోసం బోరు బావుల దగ్గర రాత్రింబవళ్లు ఉండే వాళ్లు. నిరంతర విద్యుత్ ఇస్తూ తీసుకున్న నిర్ణయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. నిరంతర విద్యుత్‌తో ఇకపై రైతులకు కష్టాలు ఉండవు.

- లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, ఖిల్లాఘణపురం

నిరంతర విద్యుత్ చారిత్రాత్మకం..



రైతులకు వ్యవసాయానికి 24 గంటలు నిరంతరంగా ఉచిత విద్యుత్ అందించడం చారిత్రాత్మక నిర్ణయం. ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదు. ఇక మోటర్లకు ఆటోమెటిక్ స్టార్టర్లు పెట్టుకునే అవసరంలేదు. కరెంటు కోసం ఎదురు చూసే పని లేకుండా పోయింది. దీని వల్ల రైతులకే కాకుండా ఇతరత్ర కుటీర పరిశ్రమలకు మేలు జరుగనుంది. నాణ్యమైన విద్యుత్ అందించడం వల్ల కరెంటు మోటర్లు కాలిపోయే బాధ కూడా తప్పింది.

- కోదండం, టీఆర్ఎస్ మండల నాయకుడు, గోపాల్‌పేట







కొత్తకోట : పాలెంలో, రామకృష్ణాపురంలో, నాటహల్లిలలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు

నిండు సంబురం

- **విజయవంతంగా కొనసాగుతున్న నిరంతర విద్యుత్**
- **నూతన సంవత్సర కానుకగా సరఫరా**
- **అన్నదాతలకు తప్పిన తిప్పలు**
- **రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్**
- **హర్షం వ్యక్తం చేస్తున్న కర్షకులు**
- **స్వయంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తున్న రైతన్నలు**
- **తొలి రోజు యథావిధిగా కరెంట్ వినియోగం**
- **పాలాభిషేకాలు చేస్తున్న రైతన్నలు, నాయకులు**

వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి : నిరంతర విద్యుత్ సరఫరా పకడ్బందీగా కొనసాగుతున్నది. 24 గంటల త్రీఫేస్ కరెంటు అందుతుండడంతో అన్నదాతలు సంబురం చేసుకుంటున్నారు. ఉమ్మడి పాలమూరులో ఎలాంటి అవాంతరాలు లేకుండా రెండు రోజులుగా విజయవంతంగా కొనసాగుతున్నది. పంట పొలాలకు సాగునీరు పారించేందుకు ఎప్పుడు మోటరు పెట్టాలన్నా రైతులు నరకయాతన పడేవారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో.. పోతుందో తెలియని అగమ్యగోచర పరిస్థితులు, 60 ఏళ్లుగా కరెంటు కష్టాలతో నలిగిపోయిన అన్నదాత నేడు ఆ పరిస్థితుల నుంచి గట్టెక్కుతున్నాడు. గడిచిన మూడేళ్లుగా సొంత రాష్ట్రంలో కరెంటు సమస్యను గుర్తించిన రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ కష్టాలను కడతేర్చుతున్నారు. ప్రధానంగా అప్పుల్లో కూరుకుపోయిన అన్నదాతలను ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని ప్రత్యేక దృష్టి సారించాడు. ఇందులో భాగంగా ప్రధానంగా కరెంటు సమస్యల నుంచి విముక్తి కల్పించారు. స్వంత రాష్ట్ర ఏర్పాటుకు ముందే తెలంగాణలో విద్యుత్‌ను దేదీప్యమానంగా కొనసాగిస్తామని సీఎం ప్రకటించారు.. ఇది విన్న నాటి కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఏర్పాటు జరిగితే.. అసలు కరెంటే ఉండదంటూ అతి తెలివి ప్రదర్శించిన సంగతి నేటితో బట్టబయలైంది. 2018 సంవత్సరం మొదటి క్షణం నుంచే నిరంతర త్రీఫేస్ విద్యుత్‌ను అందిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు రైతన్నలు నీరాజనం పలుకుతున్నారు.

ఎటు చూసినా పాలాభిషేకాలు..

రెండు రోజులుగా త్రీఫేస్ నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు అన్నదాతలు ఎటు చూసినా పాలాభిషేకం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సీఎం కేసీఆర్ నిర్ణయంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అర్ధరాత్రి, అర్థాకలితో కరెంటు కోసం అలమటించిన రైతులకు సీఎం నిర్ణయం నిండు ధైర్యాన్నిచ్చింది. గత సమైక్యపాలనలో ఏ ఒక్క రోజు కూడా కరెంటును సమృద్ధిగా వాడుకోలేని రైతన్నలకు నిజమైన పండుగలా కనిపిస్తుంది.

స్టార్టర్ల తొలగింపుపై నజర్..

సమైక్య పాలనతో కరెంట్ ఎప్పుడు వస్తుందో.., పోతుందో తెలియక రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. నేడు నిరంతర విద్యుత్ సరఫరా అవుతుండడంతో రైతులే స్వయంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకుంటున్నారు. ఈ స్టార్టర్లను తొలగించుకుంటే భూగర్భ జలాలు దుర్వినియోగం కాకుండా రక్షించుకోవచ్చు. అలాగే అవసరమున్నంత మేర కరెంట్‌ను వాడుకోవచ్చు. మోటర్లు కాలిపోకుండా కాపాడుకోవచ్చు.

యథావిధిగా కరెంటు లోడ్..

నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నప్పటికీ తొలి రోజులో పెద్దగా మార్పు రాలేదు. సాధారణంగా 12 నుంచి 13 మిలియన్ యూనిట్లు ఉమ్మడి పాలమూరులో వినియోగం అవుతుంది. అయితే, డిసెంబర్ చివరి రెండు రోజులు ఒక్కసారిగా వినియోగం పెరిగింది. అదే తీరు జనవరి 1న కూడా కొనసాగింది. డిసెంబర్ 25న 12.53 మిలియన్ యూనిట్లు, 26న 12.78, 27న 12.35, 28న 12.51, 29న 12.26, 30న 17.94, 31న 16.9 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉమ్మడి పాలమూరులో వినియోగించారు. అయితే, నిరంతర విద్యుత్ సరఫరా అయిన జనవరి 1వ తేదీన కూడా 16.23 మిలియన్ యూనిట్ల విద్యుత్ నమోదైంది. మరో వారం రోజుల పాటు నిరంతర విద్యుత్ కొనసాగితే.. రోజువారీ లెక్క అంచనాకు వస్తుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వరుస సెలవులుండటం, చలి తీవ్రత ఎక్కువగా ఉండటం లాంటి వాటితో వినియోగంలో తేడా ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.



చారిత్రాత్మక నిర్ణయం

- **వివిధ గ్రామాల్లో సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు**

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేందుకు నిరంతర విద్యుత్‌ను అందించేందుకు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, పీఏసీఎస్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజేందర్ సింగ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన మూడేళ్లలోనే 24 గంటల విద్యుత్‌ను అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులు ప్రతి ఒక్కరూ ఆటోమెటిక్ స్టార్లర్లను తొలిగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటనర్సింహారావు, కోఆప్షన్ సభ్యుడు సిరాజ్ అహ్మద్, నాయకులు అనిల్‌గౌడ్, శంకర్, తుకారాంనాయక్, వెంకటేష్, శ్రీను, విద్యార్థి విభాగం నాయకులు రియాజ్, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలకేంద్రంలో పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

కొత్తకోట : రైతుల బాంధవుడు సీఎం కేసీఆర్ అని మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ, రామకృష్ణాపురం సర్పంచ్ చెన్నమ్మ, నాటహల్లి సర్పంచ్ నాగేష్, పాలెం సర్పంచ్ బాలరాజు అన్నారు. మంగళవారం రామకృష్ణాపురం, పాలెం, నాటహల్లి గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల స్థితిగతులను ఎరిగి అన్నదాతలను రాజులను చేసేందుకు 24 గంటల కరెంట్‌ను అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏ మాత్రం పట్టించుకోలేదని వాపోయారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కోతల్లేని కరెంట్‌ను ఇస్తూ పంటల పెట్టుబడి కోసం ఈ ఏడాది నుంచి ఎకరాకు రూ.4వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఎప్పుడూ ఉంటే రైతులకు కష్టాలే ఉండవని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్, యుగంధర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, హబీబ్, బుచ్చన్న, వాహీద్, శ్రీను, అన్వర్, రాములు, బుజ్జినాయుడు, షేక్ అలీం, దశరథం, బాలస్వామి, కాశన్న, కృష్ణయ్య, విష్ణుగౌడ్, జబ్బార్, నబీబ్, నెహ్రు, చెన్నకేశవచారి, సత్యనారాయణ, ఎర్ర చెన్నరాయుడు, చెన్నమ్మ, లక్ష్మీ, వెంకటయ్య, మైబు, సుధాకర్, చందు, ప్రసన్న, సుప్రజ, లాల్‌కుమార్ తదితరులున్నారు.

రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

శ్రీరంగాపూర్ : 2018 నూతన సంవత్సరానికి కానుకగా నిరంతర విద్యుత్‌ను అందించినందుకు గాను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు సీఎం కేసీఆర్, నిరంజన్ రెడ్డిల చిత్రపటాలకు పెబ్బేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్వతాలు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే నిరంతర కరెంట్‌ను ఇచ్చిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందిందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వాహిద్దీన్, నాయకులు పృథ్వీరాజు, జలీల్, రైతులు శ్రీనివాసులు, ఆంజనేయులు, మూర్తి, సుధాకర్, బొక్కలయ్య, భీసన్న, బాల్‌చంద్రయ్య, నాగరాజు, కృష్ణయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎంతో సంతోషంగా ఉంది..



తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. 24 గంటలు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో సంతోషంగా ఉంది. గత ప్రభుత్వాలు ఏవీ రైతులను పట్టించుకోలేదు. వానాకాలం పంటలు సాగుచేయాలంటేనే చాలా భయంగా ఉండేది. ప్రస్తుతం ఆ బాధలన్నీ తొలగిపోయాయి. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

- బొజ్జన్న, రైతు, పసుపుల, కోడేరు మండలం

ఇక కరెంటు పాట్లు లేవు..



తెల్లవార్లు కరెంటు ఎప్పుడొస్తదనే ధ్యాస ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితులు లేవు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో అభినందనీయం. చెరువు, కుంటలకు నీళ్లు రావడం.. నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతో రైతుల కష్టాలు తొలగిపోయాయి.

- వెంకటయ్య, రైతు, కోడేరు

సీఎం రుణం తీర్చుకోలేనిది..



రైతును రాజు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం దేశ చరిత్రలో నిలిచిపోతుంది. రైతు బాధలు తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టం.

- శేఖర్, రైతు, మల్లేశ్వరం, పెంట్లవెల్లి మండలం

రైతు ప్రభుత్వం..

రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో అభినందనీయం. పొలాల వద్ద రాత్రింబవళ్లు కాపలా కాసే రోజులు పోయాయి. సాగు కూడా చాలా పెరిగింది. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

- నర్సింహా, రైతు, రామాపురం, పెంట్లవెల్లి మండలం



వరి నాట్లు వేస్తున్న మహిళలు

జోరుగా వరినాట్లు



తాడిపర్తి లక్ష్మీసముద్రం చెరువు కింద ఉన్న ఆయకట్టు

గోపాల్‌పేట : మండలంలోని చెరువులు, కుంటలు ఎంజీకేఎల్ఐ నీటితో నిండాయి. దీంతో ఆయకట్టు రైతులు యాసంగిలో వరి సాగు కోసం జోరుగా కరిగెట్లు చేస్తూ వరినాట్లు వేసే పనిలో నిమగ్నమై బిజీబిజీగా గడుపుతున్నారు. పొలాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కూలీలకు సైతం గ్రామాల్లోనే పనులు దొరకుతుండడంతో రైతులతో పాటు కూలీలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో రైతులు ఇంకా బిజీగా గడుపుతున్నారు. వానాకాలం పంట నుంచి ఎకరాకు రెండు పంటలకు గాను రూ.8 వేలు పెట్టుబడి అందించనుండటంతో రైతులు మరింత ఉత్సాహంగా వ్యవసాయంపై మక్కువ చూపుతున్నారు. సంస్థానాధీశులు నిర్మించిన తాడిపర్తి లక్ష్మీసముద్రం చెరువు తెలంగాణ ప్రభుత్వంలో మొదటి విడత మిషన్ కాకతీయ కింద రూ.50 లక్షలతో మరమ్మతులు చేశారు. ఈ చెరువు గతేడాది, ఈ సంవత్సరం ఎంజీకేఎల్ఐ నీటితో నిండి అలుగు పారింది. చెరువు కింద 400 ఎకరాల ఆయకట్టు ఉంది. యాసంగి పంట సాగుకు చెరువు నిండటంతో ఆయకట్టు రైతులు ఆనందంతో వరినాట్లు వేస్తున్నారు. కరిగెట చేసేందుకు గంటకు ట్రాక్టరు కిరాయి రూ.1000, గడెం కిరాయి రోజుకు రూ.1000, నాటు వేసేందుకు కూలీలకు ఒకరికి రూ.200 నుంచి 250 వరకు ఉన్నాయి. యాసంగిలో మండలంలో సుమారు మూడు వేల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

రెండు కార్ల పంటలు పండుతున్నాయి..



గతేడాది నుంచి ఎంజీకేఎల్ఐ నీటితో చెరువు నిండింది. దీంతో వానాకాలంలో బోర్లతో, యాసంగిలో చెరువు నీటితో నాకున్న ఆరెకరాల్లో వరిని సాగుచేసుకుంటున్నాను. చెరువులో నీళ్లు ఉండటంతో బోరు బావుల్లో కూడా నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. చెరువులో నీళ్లు ఉండటంతో పశువుల దాహార్తి తీరటంతో పాటు గ్రాసం కొరత తీరింది. గ్రామంలోనే కూలీ పని దొరకడంవల్ల సంతోషంగా ఉంది. రైతులకు సాగు నీళ్లు ఇచ్చిన సర్కారుకు కృతజ్ఞతలు

- జోగుల రామన్న , తాడిపర్తి రైతు

చేతి నిండా పని దొరికింది..



ఎంజీకేఎల్ఐ నీటితో చెరువు నిండటంతో గ్రామస్తులకు చేతి నిండా పని దొరికింది. నాకు చెరువు కింద ఎకరా పొలం ఉంది. చెరువు నిండటంతో వరి పంట వేసుకున్నాను. తిండి గింజలతో పాటు పశుగ్రాసం కొరత తీరింది. ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇవ్వడంతో బోర్ల కింద పంటలు వేసుకున్న రైతులకు మేలు జరుగుతుంది. వచ్చే ఏడాది వానాకాలం నుంచి పంట సాగుకు ప్రభుత్వం పెట్టుబడి అందించడం చారిత్రాత్మకం. ఇన్ని చేసిన సర్కారుకు రుణపడి ఉంటాం.

- పేరి వేమారెడ్డి, తాడిపర్తి రైతు





వరి నారు మోస్తున్న మహిళలు, కరిగెట చేస్తున్న రైతు

పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి..



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల నిరంతర విద్యుత్ కేసీఆర్ ప్రభుత్వానికి కీర్తి తీసుకువచ్చాయి. రైతును రాజుగా చేసేందుకు నిరంతర విద్యుత్‌ను ఇవ్వడం హర్షించదగ్గ విషయం. ఈ ఏడాది నుంచి రైతుల పెట్టుబడి కోసం ఎకరాకు రూ.4 వేలు ఇవ్వడం సాహసోపేతమైన నిర్ణయం. కేసీఆర్ పాలన అద్భుతంగా ఉంది.

- వామన్‌గౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, కొత్తకోట

కలలను సాకారం చేసిన సీఎం..



సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేస్తూ రైతన్న కలలను సాకారం చేస్తున్నారు. రైతు పక్షపాతిగా ఉంటున్న సీఎం రుణం ఎప్పటికీ మరువలేనిది. రైతుకు నిరంతర కరెంట్ ఇచ్చి ఘనత సీఎంకే దక్కుతుంది. రాష్ట్రం ఏర్పడిన మొదటి నెల నుంచే 9 గంటల కరెంట్ ఇచ్చి రైతన్నకు ఇబ్బందులను దూరం చేశాడు. ఇప్పుడు ఇంకా ముందుకు వస్తూ 24 గంటల కరెంట్‌ను ఇవ్వడం గర్వించదగ్గ విషయం. నిరంతర విద్యుత్ ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు, కృషి చేసిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

- మేగారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, పెద్దమందడి

నిరంతర విద్యుత్ సీఎంతోనే సాధ్యం..



రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించడం సంతోషంగా ఉంది. ఇది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సాధ్యం. గత సీమాంధ్ర పాలనలో తెలంగాణ రైతులు చాలా నష్టపోయరు. గతంలో కరెంట్ కోసం బోరు బావుల దగ్గర రాత్రింబవళ్లు ఉండేవాళ్లు. నిరంతర విద్యుత్ ఇస్తూ తీసుకున్న నిర్ణయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. నిరంతర విద్యుత్‌తో ఇకపై రైతులకు కష్టాలు ఉండవు.

- లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, ఖిల్లాఘణపురం

నిరంతర విద్యుత్ చారిత్రాత్మకం..



రైతులకు వ్యవసాయానికి 24 గంటలు నిరంతరంగా ఉచిత విద్యుత్ అందించడం చారిత్రాత్మక నిర్ణయం. ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదు. ఇక మోటర్లకు ఆటోమెటిక్ స్టార్టర్లు పెట్టుకునే అవసరంలేదు. కరెంటు కోసం ఎదురు చూసే పని లేకుండా పోయింది. దీని వల్ల రైతులకే కాకుండా ఇతరత్ర కుటీర పరిశ్రమలకు మేలు జరుగనుంది. నాణ్యమైన విద్యుత్ అందించడం వల్ల కరెంటు మోటర్లు కాలిపోయే బాధ కూడా తప్పింది.

- కోదండం, టీఆర్ఎస్ మండల నాయకుడు, గోపాల్‌పేట







కొత్తకోట : పాలెంలో, రామకృష్ణాపురంలో, నాటహల్లిలలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు

నిండు సంబురం

- విజయవంతంగా కొనసాగుతున్న నిరంతర విద్యుత్
- నూతన సంవత్సర కానుకగా సరఫరా
- అన్నదాతలకు తప్పిన తిప్పలు
- రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్
- హర్షం వ్యక్తం చేస్తున్న కర్షకులు
- స్వయంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తున్న రైతన్నలు
- తొలి రోజు యథావిధిగా కరెంట్ వినియోగం
- పాలాభిషేకాలు చేస్తున్న రైతన్నలు, నాయకులు

వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి : నిరంతర విద్యుత్ సరఫరా పకడ్బందీగా కొనసాగుతున్నది. 24 గంటల త్రీఫేస్ కరెంటు అందుతుండడంతో అన్నదాతలు సంబురం చేసుకుంటున్నారు. ఉమ్మడి పాలమూరులో ఎలాంటి అవాంతరాలు లేకుండా రెండు రోజులుగా విజయవంతంగా కొనసాగుతున్నది. పంట పొలాలకు సాగునీరు పారించేందుకు ఎప్పుడు మోటరు పెట్టాలన్నా రైతులు నరకయాతన పడేవారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో.. పోతుందో తెలియని అగమ్యగోచర పరిస్థితులు, 60 ఏళ్లుగా కరెంటు కష్టాలతో నలిగిపోయిన అన్నదాత నేడు ఆ పరిస్థితుల నుంచి గట్టెక్కుతున్నాడు. గడిచిన మూడేళ్లుగా సొంత రాష్ట్రంలో కరెంటు సమస్యను గుర్తించిన రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ కష్టాలను కడతేర్చుతున్నారు. ప్రధానంగా అప్పుల్లో కూరుకుపోయిన అన్నదాతలను ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని ప్రత్యేక దృష్టి సారించాడు. ఇందులో భాగంగా ప్రధానంగా కరెంటు సమస్యల నుంచి విముక్తి కల్పించారు. స్వంత రాష్ట్ర ఏర్పాటుకు ముందే తెలంగాణలో విద్యుత్‌ను దేదీప్యమానంగా కొనసాగిస్తామని సీఎం ప్రకటించారు.. ఇది విన్న నాటి కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఏర్పాటు జరిగితే.. అసలు కరెంటే ఉండదంటూ అతి తెలివి ప్రదర్శించిన సంగతి నేటితో బట్టబయలైంది. 2018 సంవత్సరం మొదటి క్షణం నుంచే నిరంతర త్రీఫేస్ విద్యుత్‌ను అందిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు రైతన్నలు నీరాజనం పలుకుతున్నారు.

ఎటు చూసినా పాలాభిషేకాలు..

రెండు రోజులుగా త్రీఫేస్ నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు అన్నదాతలు ఎటు చూసినా పాలాభిషేకం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సీఎం కేసీఆర్ నిర్ణయంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అర్ధరాత్రి, అర్థాకలితో కరెంటు కోసం అలమటించిన రైతులకు సీఎం నిర్ణయం నిండు ధైర్యాన్నిచ్చింది. గత సమైక్యపాలనలో ఏ ఒక్క రోజు కూడా కరెంటును సమృద్ధిగా వాడుకోలేని రైతన్నలకు నిజమైన పండుగలా కనిపిస్తుంది.

స్టార్టర్ల తొలగింపుపై నజర్..

సమైక్య పాలనతో కరెంట్ ఎప్పుడు వస్తుందో.., పోతుందో తెలియక రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. నేడు నిరంతర విద్యుత్ సరఫరా అవుతుండడంతో రైతులే స్వయంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకుంటున్నారు. ఈ స్టార్టర్లను తొలగించుకుంటే భూగర్భ జలాలు దుర్వినియోగం కాకుండా రక్షించుకోవచ్చు. అలాగే అవసరమున్నంత మేర కరెంట్‌ను వాడుకోవచ్చు. మోటర్లు కాలిపోకుండా కాపాడుకోవచ్చు.

యథావిధిగా కరెంటు లోడ్..

నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నప్పటికీ తొలి రోజులో పెద్దగా మార్పు రాలేదు. సాధారణంగా 12 నుంచి 13 మిలియన్ యూనిట్లు ఉమ్మడి పాలమూరులో వినియోగం అవుతుంది. అయితే, డిసెంబర్ చివరి రెండు రోజులు ఒక్కసారిగా వినియోగం పెరిగింది. అదే తీరు జనవరి 1న కూడా కొనసాగింది. డిసెంబర్ 25న 12.53 మిలియన్ యూనిట్లు, 26న 12.78, 27న 12.35, 28న 12.51, 29న 12.26, 30న 17.94, 31న 16.9 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉమ్మడి పాలమూరులో వినియోగించారు. అయితే, నిరంతర విద్యుత్ సరఫరా అయిన జనవరి 1వ తేదీన కూడా 16.23 మిలియన్ యూనిట్ల విద్యుత్ నమోదైంది. మరో వారం రోజుల పాటు నిరంతర విద్యుత్ కొనసాగితే.. రోజువారీ లెక్క అంచనాకు వస్తుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వరుస సెలవులుండటం, చలి తీవ్రత ఎక్కువగా ఉండటం లాంటి వాటితో వినియోగంలో తేడా ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.



చారిత్రాత్మక నిర్ణయం

- **వివిధ గ్రామాల్లో సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు**

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేందుకు నిరంతర విద్యుత్‌ను అందించేందుకు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, పీఏసీఎస్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజేందర్ సింగ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన మూడేళ్లలోనే 24 గంటల విద్యుత్‌ను అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులు ప్రతి ఒక్కరూ ఆటోమెటిక్ స్టార్టర్లను తొలిగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటనర్సింహారావు, కో ఆప్షన్ సభ్యుడు సిరాజ్ అహ్మద్, నాయకులు అనిల్‌గౌడ్, శంకర్, తుకారాంనాయక్, వెంకటేష్, శ్రీను, విద్యార్థి విభాగం నాయకులు రియాజ్, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలకేంద్రంలో పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

కొత్తకోట : రైతుల బాంధవుడు సీఎం కేసీఆర్ అని మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ, రామకృష్ణాపురం సర్పంచ్ చెన్నమ్మ, నాటహల్లి సర్పంచ్ నాగేష్, పాలెం సర్పంచ్ బాలరాజు అన్నారు. మంగళవారం రామకృష్ణాపురం, పాలెం, నాటహల్లి గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల స్థితిగతులను ఎరిగి అన్నదాతలను రాజులను చేసేందుకు 24 గంటల కరెంట్‌ను అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏ మాత్రం పట్టించుకోలేదని వాపోయారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కోతల్లేని కరెంట్‌ను ఇస్తూ పంటల పెట్టుబడి కోసం ఈ ఏడాది నుంచి ఎకరాకు రూ.4వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఎప్పుడూ ఉంటే రైతులకు కష్టాలే ఉండవని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్, యుగంధర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, హబీబ్, బుచ్చన్న, వాహీద్, శ్రీను, అన్వర్, రాములు, బుజ్జినాయుడు, షేక్ అలీం, దశరథం, బాలస్వామి, కాశన్న, కృష్ణయ్య, విష్ణుగౌడ్, జబ్బార్, నబీబ్, నెహ్రూ, చెన్నకేశవచారి, సత్యనారాయణ, ఎర్ర చెన్నరాయుడు, చెన్నమ్మ, లక్ష్మీ, వెంకటయ్య, మైబు, సుధాకర్, చందు, ప్రసన్న, సుప్రజ, లాల్‌కుమార్ తదితరులున్నారు.

రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

శ్రీరంగాపూర్ : 2018 నూతన సంవత్సరానికి కానుకగా నిరంతర విద్యుత్‌ను అందించినందుకు గాను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు సీఎం కేసీఆర్, నిరంజన్ రెడ్డిల చిత్రపటాలకు పెబ్బేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్వతాలు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే నిరంతర కరెంట్‌ను ఇచ్చిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందిందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వాహిద్దీన్, నాయకులు పృధ్వీరాజు, జలీల్, రైతులు శ్రీనివాసులు, ఆంజనేయులు, మూర్తి, సుధాకర్, బొక్కలయ్య, భీసన్న, బాల్‌చంద్రయ్య, నాగరాజు, కృష్ణయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎంతో సంతోషంగా ఉంది..



తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. 24 గంటలు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో సంతోషంగా ఉంది. గత ప్రభుత్వాలు ఏవీ రైతులను పట్టించుకోలేదు. వానాకాలం పంటలు సాగుచేయాలంటేనే చాలా భయంగా ఉండేది. ప్రస్తుతం ఆ బాధలన్నీ తొలగిపోయాయి. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

- బొజ్జన్న, రైతు, పసుపుల, కోడేరు మండలం

ఇక కరెంటు పాట్లు లేవు..



తెల్లవార్లు కరెంటు ఎప్పుడొస్తదనే ధ్యాస ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితులు లేవు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో అభినందనీయం. చెరువు, కుంటలకు నీళ్లు రావడం.. నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతో రైతుల కష్టాలు తొలగిపోయాయి.

- వెంకటయ్య, రైతు, కోడేరు

సీఎం రుణం తీర్చుకోలేనిది..



రైతును రాజు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం దేశ చరిత్రలో నిలిచిపోతుంది. రైతు బాధలు తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టం.

- శేఖర్, రైతు, మల్లేశ్వరం, పెంట్లవెల్లి మండలం

రైతు ప్రభుత్వం..

రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో అభినందనీయం. పొలాల వద్ద రాత్రింబవళ్లు కాపలా కాసే రోజులు పోయాయి. సాగు కూడా చాలా పెరిగింది. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

- నర్సింహా, రైతు, రామాపురం, పెంట్లవెల్లి మండలం



వరి నాట్లు వేస్తున్న మహిళలు

జోరుగా వరినాట్లు



తాడిపర్తి లక్ష్మీసముద్రం చెరువు కింద ఉన్న ఆయకట్టు

గోపాల్‌పేట : మండలంలోని చెరువులు, కుంటలు ఎంజీకేఎల్ఐ నీటితో నిండాయి. దీంతో ఆయకట్టు రైతులు యాసంగిలో వరి సాగు కోసం జోరుగా కరిగెట్లు చేస్తూ వరినాట్లు వేసే పనిలో నిమగ్నమై బిజీబిజీగా గడుపుతున్నారు. పొలాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కూలీలకు సైతం గ్రామాల్లోనే పనులు దొరకుతుండడంతో రైతులతో పాటు కూలీలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో రైతులు ఇంకా బిజీగా గడుపుతున్నారు. వానాకాలం పంట నుంచి ఎకరాకు రెండు పంటలకు గాను రూ.8 వేలు పెట్టుబడి అందించనుండటంతో రైతులు మరింత ఉత్సాహంగా వ్యవసాయంపై మక్కువ చూపుతున్నారు. సంస్థానాధీశులు నిర్మించిన తాడిపర్తి లక్ష్మీసముద్రం చెరువు తెలంగాణ ప్రభుత్వంలో మొదటి విడత మిషన్ కాకతీయ కింద రూ.50 లక్షలతో మరమ్మతులు చేశారు. ఈ చెరువు గతేడాది, ఈ సంవత్సరం ఎంజీకేఎల్ఐ నీటితో నిండి అలుగు పారింది. చెరువు కింద 400 ఎకరాల ఆయకట్టు ఉంది. యాసంగి పంట సాగుకు చెరువు నిండటంతో ఆయకట్టు రైతులు ఆనందంతో వరినాట్లు వేస్తున్నారు. కరిగెట చేసేందుకు గంటకు ట్రాక్టరు కిరాయి రూ.1000, గడెం కిరాయి రోజుకు రూ.1000, నాటు వేసేందుకు కూలీలకు ఒకరికి రూ.200 నుంచి 250 వరకు ఉన్నాయి. యాసంగిలో మండలంలో సుమారు మూడు వేల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

రెండు కార్ల పంటలు పండుతున్నాయి..



గతేడాది నుంచి ఎంజీకేఎల్ఐ నీటితో చెరువు నిండింది. దీంతో వానాకాలంలో బోర్లతో, యాసంగిలో చెరువు నీటితో నాకున్న ఆరెకరాల్లో వరిని సాగుచేసుకుంటున్నాను. చెరువులో నీళ్లు ఉండటంతో బోరు బావుల్లో కూడా నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. చెరువులో నీళ్లు ఉండటంతో పశువుల దాహార్తి తీరటంతో పాటు గ్రాసం కొరత తీరింది. గ్రామంలోనే కూలీ పని దొరకడంవల్ల సంతోషంగా ఉంది. రైతులకు సాగు నీళ్లు ఇచ్చిన సర్కారుకు కృతజ్ఞతలు

- జోగుల రామన్న , తాడిపర్తి రైతు

చేతి నిండా పని దొరికింది..



ఎంజీకేఎల్ఐ నీటితో చెరువు నిండటంతో గ్రామస్తులకు చేతి నిండా పని దొరికింది. నాకు చెరువు కింద ఎకరా పొలం ఉంది. చెరువు నిండటంతో వరి పంట వేసుకున్నాను. తిండి గింజలతో పాటు పశుగ్రాసం కొరత తీరింది. ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇవ్వడంతో బోర్ల కింద పంటలు వేసుకున్న రైతులకు మేలు జరుగుతుంది. వచ్చే ఏడాది వానాకాలం నుంచి పంట సాగుకు ప్రభుత్వం పెట్టుబడి అందించడం చారిత్రాత్మకం. ఇన్ని చేసిన సర్కారుకు రుణపడి ఉంటాం.

- పేరి వేమారెడ్డి, తాడిపర్తి రైతు





వరి నారు మోస్తున్న మహిళలు, కరిగెట చేస్తున్న రైతు

వనపర్తి

ntnews.com ntwanparthy.com

పీఆర్‌టీయూ డైరీని ఆవిష్కరించిన నిరంజన్‌రెడ్డి

వనపర్తి విద్యావిభాగం : నూతన సంవత్సర పీఆర్‌టీయూ డైరీని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులది ఎంతో కీలకమైన పాత్ర అని బంగారు తెలంగాణ నిర్మాణంలో కూడా ఉపాధ్యాయులే కీలక భూమిక పోషించాలన్నారు. అపరిశ్రుతంగా ఉన్న సమస్యల సాధన కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానన్నారు. డైరీ దినచర్యకు మార్గదర్శిగా, దిక్సూచిగా ఉద్యోగుల విధులకు తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కె.శివకుమార్, గౌరవ అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు వరప్రసాద్‌రావు, ప్రతాప్‌రెడ్డి, ఇంద్రారావు, ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రసాద్, పయ్యావుల కృష్ణ, రామచంద్రయ్య, జయంత్‌రెడ్డి, రాజేష్, గోపా ల్, శశిధర్‌రెడ్డి, జితేందర్, రజినీకాంత్‌రెడ్డి, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలలో విద్యార్థిని ప్రతిభ

ఖిల్లాఘణపురం: మండలంలోని మానాజీపేట గ్రామానికి చెందిన నాగలక్ష్మి జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీలకు ప్రతిభ కనబర్చినట్లు జీహెచ్‌ఎం రంగయ్య పేర్కొన్నారు. ఇటీవల రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిచిన విద్యార్థినీ మంగళవరం ఎంఈవో ఉషారాణి , ఖిల్లాఘణపురం కమ్మరిగోపి, దోరటి మహేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని అన్నిరంగాలలో ప్రతిభకనపరచి మంచి పేరు తేచ్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినీ పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకలు అభినందించారు.

కళాశాలలో న్యూఇయర్ వేడుకలు



గోపాల్ పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గోపాల్‌పేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులు న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. 2017సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలికారు. కళాశాల అధ్యాపకులచేతుల మీదుగా న్యూఇయర్ కేకు కట్ చేశారు. ఒకరి కొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు నూతన ఉత్సాహంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాని అధ్యాపకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ యుగేందర్ రెడ్డి, అధ్యాపకులు శేషయ్య, అయ్యలు, శ్రీధర్‌బాబు, సురేష్, మహిపాల్‌రెడ్డి, సరోజ, మంజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో

వనపర్తి విద్యావిభాగం : నూతన సంవత్సర పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీలను మంగళవారం రాత్రి డీఈవో కార్యాలయంలో డీఈవో సుశీందర్‌రావు ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ కాలమాన పత్రిక విది నిర్వహణలో ఎంతగానో దోహదపడుతుందని, అదేవిధంగా ఉపాధ్యాయుడు వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలలో రూపకల్పనలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. వృత్తిపట్ల నిబద్ధత సంఘానికి, ఉపాధ్యాయునికి తగిన గుర్తింపని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరప్రసాదరావు, పయ్యావుల కృష్ణ, రాంచంద్రయ్య, శ్రీనివాసులు, రవికుమార్‌రెడ్డి, రజినికాంత్, ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ..

తెలంగాణ పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను డీఆవో సుశీందర్‌రావు తన కార్యాలయంలో ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా టీపీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, రాయిపల్లి శ్రీనివాసులు మా ట్లాడుతూ కాలమాన పత్రిక ఉపాధ్యాయులకు వృత్తికి మార్గదర్శకం లాంటిదని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడికి విధి నిర్వహణకు ఎంతో ఉపయుక్తమని అన్నారు. కార్యక్రమంలో టీపీఆర్‌టీయూ నాయకులు సూర్యశేఖర్‌రెడ్డి , గస ర్లు, శేఖర్‌రావు, దర్గయ్య, రమేషాచారి, విష్ణువర్దన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులలో అవినీతిని అరికట్టేందుకు

ఎలక్ట్రానిక్ కాంటల పంపిణీ

- డీలర్లకు ఈ పాస్ మిషన్లపై అవగాహన కల్పించాం..
- జాయింట్ కలెక్టర్ నిరంజన్‌రావు
- డీలర్లకు ఎలక్ట్రానిక్ కాంటలను పంపిణీ చేసిన జేసీ



రేషన్ షాపులో ఎలక్ట్రానిక్ కాంటను ప్రారంభించిన జేసీ నిరంజన్‌రావు

వనపర్తి క్రైం : రేషన్ షాపులలో అవినీతిని అరికట్టేందుకు తెలంగాణ ప్రభు త్వం ఆదేశాల మేరకు జిల్లాలో డీలర్లకు ఎలక్ట్రానిక్ కాంటలను పంపిణీ చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ నిరంజన్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ఉన్న 8వ రేషన్ దుకాణం వద్ద ఆయన ఎలక్ట్రానిక్ కాంటను డీలర్ బచ్చు రాముకు అందజేశారు. అనంతరం అక్కడి రేషన్ లబ్ధిదారులతో సరుకులపై ఆరా తీశారు. కొన్ని నెలలుగా ప్రభుత్వం రేషన్ షాపులలో అవినీ తిని అరికట్టేందుకు మార్పులు చేస్తువస్తుందని ఇటీవలనే జిల్లాలోని డీలర్లకు ఈ పాస్ మిషన్లపై అవగాహన కల్పించి ప్రతి గ్రామానికి ఈ పాస్ మిషన్లు అందజేసినట్లు ఆయన తెలిపారు.

అనంతరం ముగ్గురు లబ్ధిదారులకు డీఎస్‌వో తనూజతో కలిసి ఈ పాస్, ఎలక్ట్రానిక్ కాంట ద్వారా సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎస్‌వో రాజేందర్‌రెడ్డి, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఆలయంలో ..

పౌర్ణమి వేడుకలు



ఆలయంలో సాముహిక కుంకుమార్చన నిర్వహిస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్ / సాంస్కృతికం : జిల్లా కేంద్రంలోని పాన్‌గల్ రోడ్డులో గల చౌడేశ్వరి ఆలయంలో మం గ ళవారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారి కి కుంకుమార్చన, అలంకరణ, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సోగటం వీరచక్రియ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొంతం ప్రశాంత్, పట్టణ కార్యదర్శి మదన్‌మోహన్, అధ్యక్షుడు పవన్‌కుమార్, కోశాధికారి మద్దిలేటి, గుంపు శ్రీను, పూరు శేఖర్, బుచ్చన్న, శంకర్, శేషయ్య, వెంకటేష్, రాజశేఖర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మారం చంద్ర శేఖర్, చంద్రుడు, కృష్ణ, రాజు, మో హన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలి

వనపర్తి వైద్యం : అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల వనపర్తి జిల్లాల ఇన్‌చార్జి అధ్యక్షుడు డేవిడ్ అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా బోయపల్లిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వేలును ధ్వంసం చేసిన దుండగలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు మహేష్ , నాగరాజు, కేశన్న, గంగన్న ఉన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

వనపర్తి క్రైం : జనంలోకి తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి జనవరి 22వ తేదీ వరకు జరుగుతాయని టీ మాస్ జిల్లా కన్వీనర్ దేవేందర్ అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ దేశంలో, రాష్ట్రంలో సబ్బండ వర్గాల సామాజిక తరగతుల ప్రజలు తరత రాలుగా నాగరిక సమాజానికి పునాదిరాళ్లుగా ఉండి అనేక రకాల వృత్తులు, వ్యవసాయం చేస్తున్నారన్నారు. కేవలం 7శాతం ఉన్న అగ్రవర్గాల అధిపత్యానికి బలిఅవ్వటం దారుణంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతమైన లక్ష్యం కోసం జరిగే జన చైతన్య యాత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఎంబీసీ, మైనార్టీల తో పాటు ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీ మాస్ నాయకులు పు ట్ట ఆంజనేయులు, కురుమయ్య, రాములు, ఆర్‌ఎన్ రమేష్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

వనపర్తి క్రీడలు : శాస్తా బయో ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటేడ్ హామాలీ సంఘం జిల్లా మహాసభలు సీఐటీయూ జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెబ్బేర్ మండలం బిడ్జి రంగాపూర్ గ్రామంలో జనవరి 3వ జరుగనున్నట్లు సీఐటీయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మండ్ల రాజు,పుట్ట ఆంజనేయులు, బాలయ్యలు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఈ మహాసభకు హామాలి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుధాకర్ ముఖ్య అతిథిగా వస్తున్నట్లు వారు తెలిపారు.

ఆశలకు వ్యాధుల నిర్మూలనపై అవగాహన



ఆశల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు

గోపాల్‌పేట : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల వైద్యాధికారి మంజుల ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశల పారితోషికం, జాబ్ చాట్ గురించి అడిగారు. ఐడీఎస్‌పీ గురించి గ్రామాలలో వచ్చు వ్యాధుల గురించి అవగాహన కలిగించారు. కేసీఆర్ కిట్ గురించి, ప్రసవం చేయించుకున్న మహిళకు నాలుగు విడతలుగా వచ్చు డబ్బుల గురించి వివరించారు. దవాఖానలో కాన్పు చేయించుకున్న కాశమ్మ అనే మహిళకు కేసీఆర్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విష్ణు వర్దన్ గౌడ్, పీహెచ్‌ఎన్ మాణిక్యమ్మ, ఎంపీహెచ్ ఎస్ నిరంజన్, నాగరత్నమ్మ, పెల్లిస్, భద్రయ్య, జ్ఞానేశ్వర్, రత్నాకర్, మధుబాబు, రాజేందర్, భూషన్, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి



నాటిన మొక్కలను నీరు పోస్తున్న దృశ్యం

ఖిల్లాఘణపురం : హరితహారంలో నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలని ఫిల్డ్‌అసిస్టెంట్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని శాపూర్ గ్రామంలోని అముదంబండతండా చెట్టు చెట్టు నీరు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో జరిగిన చెట్టు చెట్టుకు నీరు కార్యక్రమానికి ఉపాధిహామీ సిబ్బందితో కలసి మొక్కలు నీరు పోశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికీ హరితహారంలో 36వేల మొక్కలను నాటడం జరిగిందని, వాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడి గ్రామాన్ని హరిత వనంగా మార్చాలన్నారు. చెట్లు ఎక్కువగా ఉంటే అధికంగా వర్షాలు పడుతాయన్నారు. ఇప్పటి నుంచి ప్రతి వారం గ్రామాలలో చెట్టు చెట్టుకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పాగోట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

సేంద్రియం దిశగా అడుగులు

- గో-ఆధారిత వ్యవసాయంతో రైతులకు మేలు
- రెండు సంవత్సరాలుగా ప్రకృతి సాగుపై దృష్టి
- పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న సంకాపురం రైతు సత్యనారాయణ



సేంద్రియ ఎరువుతో సాగుచేసిన కంది పైరును చూపుతున్న రైతు సత్యనారాయణ

అయిజ రూరల్ : రైతులు రసాయన, క్రిమిసంహారక మందులు వాడడం వల్ల పంటల సాగు వ్యయం పెరిగి భూసారం తగ్గి నానాటికి పంట దిగుబడి తగ్గుతుంది. ఫలితంగా రైతులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. రసాయన ఎరువులు వాడరాదని శాస్త్రవేత్తలు చెబుతున్నా విధిలేని పరిస్థితిలో రైతులు వాటినే వాడి ఒకవైపు పంటల వ్యయం పెరిగి మరోవైపు భూములు చౌడుబారి పోతున్నాయి. కొద్దిమంది రైతులు మాత్రం ఇటీవల కాలంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం దిశగా అడుగులు వేస్తున్నారు. అలాంటి వారిలో మండల పరిధిలోని సంకాపురం గ్రామానికి చెందిన రైతు సత్యనారాయణ ఒకరు. 2013 అక్టోబర్ నెలలో ఆత్మ సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పట్టణంలో సుభాస్ పాలెకర్ శాస్త్రవేత్త రైతులకు మూడు రోజుల పాటు గో-ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సత్యనారాయణ ఆనాటి నుంచి తన రెండు ఎకరాలలో ఇంటికి అవసరమయ్యే కూరగాయలు, పప్పు దినుసులు సాగు చేస్తున్నాడు. ఈ రెండు ఎకరాలకు తన సొంత గోవుల నుంచి సేకరించిన మూత్రం, పేడ, వేపకషాయం తదితర వాటితో సేంద్రియ ఎరువును తయారు చేసుకొని పంటలపై పిచికారి చేసి అధిక దిగుబడి పొందుతున్నాడు. అయితే ఈ ఏడాది సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచి సేంద్రియ ఎరువుల ఆధారంగా ఒక ఎకరా కందిపైరును సాగు చేశాడు. ప్రస్తుతం అది కోత దశలో ఉండగా మంచి దిగుబడి ఇస్తుందన్న నమ్మకంతో రైతు సత్యనారాయణ ఉన్నాడు. అలాగే గ్రామంలోని మిగతా రైతులు కూడా సేంద్రియ వ్యవసాయం సాగుచేయాలని చెబుతున్నాడు.

గోమూత్ర పిచికారితో అద్భు త ఫలితాలు..

విత్తనశుద్ధి మొదలుకొని చీడపీడల నివారణ వరకు సాధారణ ఎరువులపై ఆధారపడకుండా గోవుమూత్రం, పేడతో తయారైన పదార్థంతో అధిక దిడుబడి పొందే వీలుంది. పైర్లు సాగుచేసే ముందు పదికిలోల ఆవుపేడ, పదిలీటర్ల గోవుమూత్రం, రెండు కేజీల బెల్లం, రెండు కేజీల పప్పుధాన్యాన్ని ఒక చోట కలిపి మూడురోజులు నిల్వ ఉంచి పంట సాగు చేసే సమయంలో చల్లితే భూమి సారవంతమై మొలకలు ఏపుగా పెరుగుతాయి. పెరిగిన మొలకలపై నెల రోజుల తర్వాత ఐదు కేజీల సీతాఫలం ఆకులను నూర్పిడి చేసి పది లీటర్ల గోవు మూత్రాన్ని కలిపి మరగించి పంటపై పిచికారి చేస్తే సత్ఫలితాలు పొందే వీలుంది.

నిమాస్త్రంతో చీడపీడల నివారణ

చీడపీడల నివారణకు క్రిమిసంహారక మందులకు స్వస్తి పలికి వంద లీటర్ల నీటిలో ఒక కేజీ ఆవుపేడ, ఐదు లీటర్ల గోవుమూత్రం, ఐదు కేజీల వేపగింజల పిండి బాగా కలియతిప్పి 24గంటల పాటు నానబెట్టాలి. ఈ ద్రావణాన్ని వారం రోజుల్లోపు పంటలపై పిచికారి చేసుకుంటే చీడపీడలు పైరు దరి చేరవు. నిమాస్త్రంను ఆరు నెలలపాటు నిల్వ ఉంచుకోవచ్చు. నిల్వ ఉంచుకునే మందును తయారు చేసుకునేందుకు రెండు కేజీల సీతాఫలం ఆకులు, రెండు కేజీల పల్లెరాకులు, రెండు కేజీల వేపాకు తీసుకొని వేరువేరుగా నూర్పిడి చేసుకోవాలి. 20లీటర్ల గోవు మూత్రంలో వేసి బాగా ఉడికించాలి. తదనంతరం 24గంటల పాటు చల్లారనివ్వాలి. తర్వాత వడబోసి నిల్వచేసుకోవాలి. అలా తయారు చేసుకున్న బ్రహ్మాస్త్రం ఆరు నెలలపాటు నిల్వ ఉంచుకోవచ్చు. దీంతో ప్రధానంగా పైర్లపై వచ్చే ఆకుముడత, కాండం, కాయతొలుచు, వేరుకుళ్లు తదితర తెగుళ్ల నివారణకు తోడ్పడుతుంది.

జీవామృతంతో పైర్లకు మరింత జీవం

జీవామృతం తయారీకి ఐదు లీటర్ల గోవుమూత్రం, రెండు కిలోల బెల్లం, రెండు కిలోల శనగలు, ఉలువలు, పెసర్లు, మినుములు పిండిగా నూర్పిడి చేసుకొని గట్టునుంచి సేకరించిన కొంత మట్టిని కలిపి 48గంటల పాటు నానబెట్టి వంద కిలోల ఆవుపేడతో కలిపి స్ప్రే చేసుకోవాలి. దీంతో పైర్లకు మరింత జీవం వస్తుంది. ఫలితంగా సత్ఫలితాలు పొందవచ్చు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి ..

సేంద్రియ ఎరువుల వాడకం వల్ల పెట్టుబడులు తగ్గడంతోపాటు భూసారం పెరిగి అధిక దిగుబడి పొందే అవకాశం ఉంది. రసాయన ఎరువులతో ఒక ఎకరా విస్తీర్ణంలో పంటను సాగుచేస్తే పదివేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అదే సేంద్రియ ఎరువులతో సాగు చేస్తే మూడువేల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. ఇన్ని విధాలుగా లాభాలు ఉన్న సేంద్రియ వ్యవసాయంపై రైతులందరూ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

ప్రతి ఇంట్లో గోవు ఉండాలి : సత్యనారాయణ, రైతు

రైతు ఇంట్లో గోవు ఉంటే పాడితోపాటు సేంద్రియ వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంది. సకల దేవతలకు నిలయమైన గోవును పెంచడం వల్ల మనకు ప్రాణవాయువుతోపాటు అత్యంత పోషక విలువలున్న పాలు, పెరుగు, వెన్న, నెయ్యి లభిస్తాయి. అలాగే గోవు మూత్రం, పేడతో తయారు చేసుకున్న మిశ్రమాలు సేంద్రియ వ్యవసాయంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతాయి. ప్రతి రైతు గోవును పెంచి సేంద్రియం దిశగా అడుగులు వేసి కలుషితం లేని ఆహార ఉత్పత్తులను పండించి అందరికీ ఆదర్శంగా నిలవాలి.

కారు బోల్తా : నలుగురికి గాయాలు


ప్రమాదంలో దెబ్బతిన్న కారు

గోపాల్‌పేట : కారు బోల్తా పడి నలుగురికి గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ జగన్ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఎలిశెట్టి శ్రీనివాసులు మంగళవారం భార్య లక్ష్మీ, పిల్లలతో కలిసి కారులో అత్త గారి ఊరైన వట్టెం గ్రామానికి బయలు దేరాడు. ఈ క్రమంలో బుద్దారం గ్రామ సమీపంలో అతి వేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంతో కారు నడుపుతున్న శ్రీనివాసులు, అతని భార్య, పిల్లలకు గాయాలయ్యాయి. అటుగా వస్తున్న అతడి స్నేహితుడు సురేష్ ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించాడు. సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గాయపడ్డ వారిని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఆయన చెప్పారు.

మనగుడి

- 2వేల ఏండ్ల నాటి చరిత్ర నిక్షిప్తం
- దక్షిణ కాశీగా ప్రసిద్ధి
- ఓ వైపు దుందుభీ పరివాహకం..
- మరో వైపు భక్తులకు ఆహ్లాదకరం
- చరిత్ర పుటల్లో మీనాంబరం ప్రత్యేకత
- నాటి దండాకారణ్యంలో స్వర్ణదేశ్వరుడి ఆలయం

భక్తుల కొంగు బంగారం.. స్వర్ణవేదీశ్వరుడు



మీనాంబరం ఒడ్డున ఉన్న స్వర్ణవేదీశ్వర ఆలయం

జడ్చర్ల, నమస్తే తెలంగాణ : పడమర దిశకు ముఖమై ఉన్న ఈశ్వరుడి దర్శనంతో కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం అల్వాన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కుర్రగడ్డపల్లి శివారులో మీనాంబరం (దుందుభీ) వాగు ఒడ్డును అనుసరించి వెలసిన స్వర్ణవేదీశ్వరుడి ఆలయం ఎంతో మహిమాన్వితమైనదిగా ప్రసిద్ధి కెక్కింది. ఆలయం 12వ శతాబ్ధి కాలానికి చెందినదిగా పశ్చిమ చాళుక్యులు నిర్మించినట్లు పురాణాలు చెప్పున్నాయి. ఆలయానికి సమీప దూరంలో గంగాపురం కేంద్రంగా నిర్మించిన చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి ముందుగానే కుర్వగడ్డపల్లి శివారులోని దుందుబీ వాగు ఒడ్డున గల దట్టమైన దండకారణ్యంలో చాళుక్యులు స్వర్ణవేదీశ్వరు ని ఆలయాన్ని నిర్మించి నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

ఇది పురాణం

రాముడు రావణాసురుడిని చంపిన తర్వాత బ్రహ్మ హత్యా ప్రాపకం పోగొట్టుకోవడానికి వస్తు, స్థానికంగా కోటి లింగాలను ప్రతిష్ఠించేందుకు కుర్వగడ్డపల్లి శివారులోని దుందు బీ (మీనాంబరం) వాగు ఒడ్డున 10 చోట్ల లింగాలను ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెప్పున్నాయి. ఇందులో భాగంగానే మీనాంబరం వాగు ఒడ్డున అనేక చోట్ల లింగ ప్రతిష్ఠ జరిపినట్లు పూర్వీకుల ఇతిహాసంగా చెప్పుకుంటున్నారు. ఇందులో భాగంగానే మీనాంబరం ఒడ్డున 10 చోట్ల లింగాలను ప్రతిష్ఠించగా స్వర్ణవేదీశ్వర ఆలయం నిర్మితమైనట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఆలయ పునః నిర్మాణం

స్వర్ణవేదీశ్వర ఆలయం పునః నిర్మాణం చేపట్టేందుకు భక్తులు ముందుకు వచ్చారు. అనాది కాలంగా అభివృద్ధికి నోచుకోని ఆలయంలో భక్తుల సహకారంతో ధర్మకర్తల మండలి సభ్యులు ముందుకు సాగుతున్నారు. పలువురు వాస్తు శిల్పులను రప్పించి ఆలయానికి ఉన్న వాస్తు దోషాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం దూపదీప నైవేద్యాలు ఏర్పాటుతో పాటు, అర్చకులను నియమించారు. ఆలయంలో శిథిలావస్థకు చేరిన సత్రాలకు భక్తుల సహకారం వల్ల మరమ్మతులు చేయించారు. గర్భగుడిపై గోపుర నిర్మాణం పూర్తిచేసినట్లు స్థానికంగా ఉన్న భక్తులు స్పష్టం చేస్తున్నారు.



ఆలయంలోని శివ లింగం


ప్రత్యేక కార్యక్రమాలు

శివరాత్రి సమయంలో ఎనిమిది రోజుల పాటు జాతర (బ్రహ్మోత్సవాలు) వైభవంగా నిర్వహిస్తున్నారు. అగ్నిగుండాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. స్వామివారికి కల్యాణం, రథోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. ప్రతి సోమవారం భజనలు నిర్వహిస్తున్నారు. మాస శివరాత్రి రోజున పల్లకీ సేవ, నిత్యపూజలు జరుగుతున్నాయి.

ధ్వజ ప్రతిష్ఠకు చర్యలు

వచ్చే మాఘ మాసంలో ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించేందుకు చర్యలు తీసుకుంటునినారు. అదే విధంగా నంది, గణపతి విగ్రహాలతో పాటు పార్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠించేందుకు చర్యలు తీసుకున్నామని ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు.

దక్షిణ కాశీకి సమానం



శ్రీకాళహస్తీలోని సువర్ణముఖి నదీతీరంలో వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడికి సమానంగా దక్షిణ కాశిగా అభివృద్ధి పరచడం కోసం మీనాంబరం వాగు ఒడ్డున ఉన్న స్వర్ణవేదీశ్వర ఆలయం అభివృద్ధి చేసే దిశగా భక్తులు ముందుకు రావాలి. పశ్చిమ చాళుక్యులు నిర్మించిన స్వర్ణవేదీశ్వర ఆలయం పునః నిర్మాణానికి స్థానికంగా ధర్మకర్తల మండలి సభ్యులు తీసుకుంటున్న చర్యలు అమోఘమని అన్నారు. ఇందుకు దాతల సహకారం అవసరం.

- బైరంపల్లి దిలీప్ శర్మ, ఆలయం ప్రధాన అర్చకులు

స్వర్ణవేదీశ్వరుని మహిమ గొప్పది



మీనాంబరం ఒడ్డున ఉన్న స్వర్ణవేదీశ్వర ఆలయంలో శివుని మహిమ గొప్పది. కోరిన కోర్కెలు తీర్చే ముక్తి ప్రదాతగా భక్తుల నుంచి నిత్యారాధన పొందుతున్నాడు. శివాలయాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వాస్తు దోషం లేకుండా చూడాలి. ఏటా జరుగుతున్న కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మాస శివరాత్రి రోజున పల్లకీ సేవలతో పాటు భజనలు భక్తులను మైమరిపిస్తున్నాయి.

-వెంకటేశ్వర శర్మ, ఆలయ అర్చకులు

దాతల సహకారం తీసుకుంటాం



స్వర్ణవేదీశ్వర ఆలయం పునః నిర్మాణానికి భక్తుల సహకారం ప్రముఖమైనది. నిత్యం ధూపదీపాలతో పాటు పూజలు, భజనలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఆలయంలో శిథిలమైన సత్రాలకు పూర్వవైభవం తెచ్చాం. విరాళాలు సేకరించి సత్రాలకు పైకప్పులు వేశాం. ఆలయ అభివృద్ధికి దాతల సహకారం తీసుకుంటాం. ఆలయానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి. తాగునీటి వసతి, వసతి సౌకర్యాలపై దృష్టి సారించాం.

-గోద గోపాల్ ముదిరాజ్, ధర్మకర్తల మండలి చైర్మన్

సుదూర ప్రాంతాల నుంచి..

మీనాంబరం(దుండుబీ) ఒడ్డును అనుసరించి ఉన్న స్వర్ణవేదీశ్వర ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. నారాయణపేట, వనపర్తి, షాద్‌నగర్, గద్వాల, అచ్చంపేట, కల్వకుర్తి తదితర ప్రాంతాల నుంచి నిత్యం వందల సంఖ్యలో స్వామిని దర్శించుకుంటారు.

సూక్ష్మ సేద్యానికి.. ప్రోత్సాహం

- ఆరుతడి పంటలకు డ్రిప్, స్ప్రింక్లర్లు
- సాగుకు సాయమందిస్తున్న తెలంగాణ సర్కారు
- దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు మంజూరు
- కరువు జిల్లా రైతులకు సీఎం కేసీఆర్ వరం
- ఆసక్తి చూపుతున్న వేరుశనగ రైతులు
- ఆరుతడితోపాటు ఉద్యానవన పంటల సాగు వైపు ఆసక్తి



స్ప్రింక్లర్ల సాయంతో సాగవుతున్న వేరుశనగ

నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ : రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నది. సాగు పరిస్థితులను అంచనా వేస్తూ సాగుకు సాయం చేసేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. ప్రధానంగా నీటి వనరులు లేని ప్రాంతాల్లో పంటల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకున్నది. డ్రిప్, స్ప్రింక్లర్లను రైతులకు అందజేయాలని అధికారులకు ఆదేశాలిచ్చింది.

రైతుకు మద్దతుగా..

జిల్లాలో ప్రస్తుతం చెరువులు, కుంటలు, బోర్లలో నీరున్నా.. పంటల చివరి దశలో కొంత ఇబ్బందులు ఎదురవుతాయని వ్యవసాయ శాఖ అంచనా. దీనికోసం ఆరుతడి పంటల సాగుకు ముందు నుంచే అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది నీటి గలగలలు ఉన్నప్పటికీ.. అంతకు ముందు పరిస్థితులు దారుణంగానే ఉండేవి. ఈ నేపథ్యంలో జిల్లాలో డ్రిప్, స్ప్రింక్లర్ల సేద్యానికి ప్రభుత్వం మద్దతుగా నిలుస్తున్నది. గతేడాది నుంచి దీనిపై రైతులకు ఎక్కువగా అవగాహన కల్పిస్తున్నారు. పండ్ల తోటలు, వేరుశనగతో పాటు ఇతర పంట లకు డ్రిప్, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సాహం ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్, 75 శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్లు మంజూరు చేస్తున్నారు. అదే విధంగా 5 ఎకరాలు పైబడిన రైతులకు 80 శాతం సబ్సిడీతో డ్రిప్, 75 శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్లు అందిస్తు న్నారు. దాదాపు రూ. 25 నుంచి రూ.30వేల విలువ చేసే స్ప్రింక్లర్లకు రూ.6,400లు రైతులు డీడీలు తీసి అధికారులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అదే విధంగా రూ.లక్ష పైబడిన డ్రిప్‌కు రాయితీ మినహాయించి మిగిలిన సొమ్మును డీడీ తీసి సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. అధికారులతో పాటు మీ సేవ కేంద్రాల నుంచి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డ్రిప్‌లో 20 మీటర్ల 25పైపులు, 5నల్లాలతో పాటు డ్రిప్ మిషన్ అందిస్తున్నారు. సాగుకు సాయం చేయడంతో పాటుగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా రైతుల ను ఆరుతడి పంటల వైపు ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో ఎక్కువ శాతం రైతులు బోర్లు, బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న నేపథ్యంలో యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేయాలని, దీనికి డ్రిప్, స్ప్రింక్లర్లు ఎక్కువగా అవసరం ఉంటుందని భావిస్తున్నారు. ప్రభుత్వం పంటల సాగుకు అందించే డ్రిప్, స్ప్రింక్లర్లపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు.

పనులు వేగవంతం చేయండి



శ్రీవారి సముద్రం మినీ ట్యాంక్‌బండ్ పనులను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- మినీ ట్యాంక్‌బండ్‌పై జాతీయ నేతల విగ్రహాలు ఏర్పాటు చేయాలి
- స్వామి వారి బ్రహ్మోత్సవాల్లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- శ్రీవారి సముద్రం పనులు పరిశీలించిన మంత్రి

కొల్లాపూర్‌టౌన్ : సింగవట్నంలోని శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌ను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చి దిద్దేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, పర్యాటక శాఖాధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మంగళవారం ఉదయం శ్రీవారి సముద్రం వద్ద జరుగుతున్న మినీ ట్యాంక్‌బండ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ నిర్మాణ పనులు, స్టేజ్ థియేటర్, కాటేజీల నిర్మాణ పనులకు సంబంధించి తీసుకోవాల్సిన మార్పులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా ట్యాంక్‌బండ్‌పై మహాత్మాగాంధీ, అంబేద్కర్, జ్యోతిరావుపూలేతోపాటు తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ తదితర 20 విగ్రహాలు నెలకొల్పేందుకు వెంటనే మార్కౌట్ ఇచ్చి పది రోజుల్లోనే నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఈ సుధాకర్‌రెడ్డికి సూచించారు. అదే విధంగా సింగోటం చౌరస్తా నుంచి కొల్లాపూర్ టౌన్ వరకు త్వరలో నిర్మాణం కాబోతున్న ఫోర్‌లైన్ రోడ్డు డివైడర్‌పై కొల్లాపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి స్వర్గస్తులైన మాజీ ఎమ్మెల్యేల విగ్రహాలను నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. సింగవట్నం శ్రీవారి సముద్రం రిజర్వాయర్ కట్టపై 50 అడుగుల కొలతల్లో జాతి నేతల విగ్రహాలను నెలకొల్పి షీనరీ, లైటింగ్ తదితర నిర్మాణాలను వెను వెంటనే చేపట్టాలని, లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల ఆరంభం రోజే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టేందుకు వీలుగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం శ్రీవారి సముద్రం నుంచి పాదుగుల గుట్ట వద్ద గల వివిధ చిత్రాలను ఆయన పరిశీలించారు. శ్రీవారి సముద్రంలో పర్యాటకులు విహరించేందుకు గాను అవసరమైన లాంచీలను కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. అక్కడే ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో ఆయన మాట్లాడుతూ సింగవట్నం శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌ను పర్యాటక రంగ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వాకబ్ చేశారు. అంతకు ముందు ఈఈ సుధాకర్‌రెడ్డి పట్టణంలోని ఎంజేకేఎల్ఐ అతిథి గృహంలో మంత్రిని కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట జడ్పీటీసీ హన్మంత్‌నాయక్, ఉమ్మడి మండలాధ్యక్షులు రాజేష్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కృష్ణయ్య, మంత్రి రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు, టీఆర్ఎస్ నాయకులు రాజగోపాల్‌యాదవ్, సింగవట్నం గ్రామ నాయకులు లాలి, కృష్ణయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్, మాజీ ఎంపీటీసీ వేముల వెంకట్ పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీధర్

ప్రతి శనివారం వాటరింగ్ డే

- నర్సరీలలో 1.46 కోట్ల మొక్కలను విత్తడానికి చర్యలు
- జిల్లా అధికారుల సమావేశంలో నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీధర్

నాగర్‌కర్నూల్‌టౌన్ : హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించే కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం మొక్కలకు నీరందించే వాటరింగ్ డే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో తెలంగాణకు హరితహారం, గణతంత్ర దినోత్సవ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను బతికించ డానికి ప్రతి శనివారం విధిగా నీరు పోసే మాస్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో అన్ని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాలల స్థాయి విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నాటిన మొక్కలకు నీరందించే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. వచ్చే వానాకాలంలో హరితహారంలో 1. 35 కోట్ల మొక్కలను నాటనున్నందున అందుకు అనుగుణంగా నర్సరీలలో 1.46 కోట్ల మొక్కలను విత్తడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే వారం నిర్వహించే సమావేశంలో గ్రామం వారీగా, రోజు వారీగా ఎన్ని మొక్కలు నాటుతారో ప్రణాళికలు అందజేయాలని ఆదేశించారు. గొర్రెలకు ఆహారంగా ఉపయోగపడే తుమ్మ మొక్కలను 2.5 లక్షలు చెరువు గట్ల వెంట నాటడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు

జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి సంబంధిత శాఖలు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాల విషయంలో కచ్చితంగా ప్రశంసా పూర్వకంగా విధులు నిర్వహించిన వారికే జనవరి 15 సిఫారసు చేయాలన్నారు. అదే విధంగా ప్రసంగానికి సంబంధించిన నివేదికలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఒక పేజీకి మించకుండా ముఖ్య ప్రణాళిక అధికారికి 7వ తేదీలోగా అందించాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ సురేందర్‌కరణ్, డీఆర్‌డీవో సుధాకర్, డీఎఫ్‌వో జోజి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈడీఎంను అభినందించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్‌టౌన్ : నాగర్‌కర్నూల్ జిల్లా ఈ-డిస్ట్రిక్(ఈడీఎం) మేనేజర్ నరేష్‌ను కలెక్టర్ శ్రీధర్ మంగళవారం అభినందించారు. టీ-వాలెట్‌లో 100K digithon కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో 5వ స్థానంలో నిలపడం పట్ల అభినందనీయమన్నారు. ఈ మేరకు గత శనివారం హైదరాబాద్‌లోని జెఎన్‌టీయూ లో మీసేవ కమిషనర్ జీటీ వెంకటేష్‌రావు చేతుల మీదుగా ప్రశంసను అందుకున్నారు. టీ-వాలెట్ పట్ల విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల చేసిన కృషికి ఈ అవార్డుకు ఎంపికైనట్లు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి
- పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి లక్ష్మారెడ్డి




పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

ఊర్కొండ : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు. మండల రీ సోర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్లను విడుదల చేశారు. అంతకు ముందు కా ర్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంత్రి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం తో పాఠశాలను బలోపేతం చేయాల ని, ఉపాధ్యాయులు అంకిత భా వం తో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎస్‌సీ నాయక్, ఎంపీపీ దీపగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ హైమావతి, తహసీల్దార్ రాంరెడ్డి, ఎంపీడీవో కుమారస్వామి, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రావణ్, మండల అధ్యక్షుడు చంద్రశేఖ, జిల్లా ఉపాధ్యక్షుడు జో సెఫ్, మండల అసోసియేట్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి ప్రవీణ్, నాయకులు సరళాబాయి, శ్రీదేవి, ప్రకాష్, సత్యనారాయణ, తావేటి నాయుడు, నబ్యానాయక్‌తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎస్ కాప్‌పై ప్రతి పోలీస్‌కు శిక్షణ

- ఆధునిక సాంకేతికతతో నేరాల అదుపు
- జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



తిమ్మాజిపేటలో ఎస్ఐలతో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

తిమ్మాజిపేట : నేరాల అదుపు కోసం నూ తన సంవత్సరంలో రాష్ట్రం అమలు చేస్తు న్న టీఎస్ కాప్‌పై జిల్లాలో ప్రతి పోలీస్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఆయన విలేకరులతో మా ట్లాడారు. కాప్‌పై హోం గార్డ్ తో సహ ప్రతి కానిస్టేబుల్‌కు శిక్షణ ఇ స్తామన్నారు. దీంతో పాటు వారి ప్రతిభ ఆధారంగా విధులు కేటాయిస్తామన్నారు. నేరాల అదుపునకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటామన్నారు. అవసరమైన ప్రతి చోట స్థానిక కమ్యూనిటీల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నేరాల అదుపు కోసం గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ మేర కు త్వరలోనే గ్రామసభలు ఏర్పా టు చే యనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో శాం తి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని ఆయన వివరించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమావేశం అయ్యాయి. ఈ సందర్భంగా ఆయ న సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడు తూ పోలీసులు ప్రజలతో మమేకం కావాలని, అప్పుడే నేరాల రేటు తగ్గిపోవడంతోపాటు పోలీసులకు ప్రజలు కూడా స హక రిస్తారని ఆయన వివరించారు. ఆయ న వెంట నాగర్‌కర్నూల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ నారాయణ తదితరులు ఉన్నారు.

రైతులు సంక్షేమ పథకాలను..

అందిపుచ్చుకోవాలి

- మినుముల పంటను సాగు చేయాలి
- ఆర్థిక పరిపుష్టి సాధించాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ టౌన్ : రైతులు, వ్యవసాయ కూలీలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మహ్మదాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ కూలీలు వేరుశనగ పంట పెరికే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ సందర్భంగా గమనించిన మంత్రి తన కాన్వాయ్‌ను ఆపి కూలీల వద్దకు చేరుకొని కూలీలతో ముచ్చటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో రైతుల వ్యవసాయ రంగాభివృద్ధి కోసం సాగు, తాగునీరు, విద్యా, ఉద్యోగాలు అందించడంతో పాటు పింఛన్లు, సబండ వర్గాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఆయన వివరించారు. ఆయా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రెండో పంటగా వ్యవసాయ పొలాల్లో మినుముల పంటను సాగు చేయాలన్నారు. కృష్ణానది బ్యాక్ వాటర్‌లో నీరు ఉన్నంత కాలం వ్యవసాయ పొలాలకు విధిగా సాగునీటి సౌకర్యం, ఎంజీకేఎల్ఐ, భీమా, జూరాల ప్రాజెక్టుల నుంచి ప్రతిసెంటుకు సాగునీటి సౌకర్యం అందిస్తామని ఆయన భరోసా వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకం కింద అన్ని విధాలుగా కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.



మోజర్ల గ్రామంలో వీధులగుండా పర్యటిస్తున్న నిరంజన్‌రెడ్డి

24 గంటల కరెంట్ అమోఘం

- రైతులను భుజాలపై మోస్తున్న తెలంగాణ ప్రభుత్వం
- సమైక్య రాష్ట్రంలో పాలమూరు ప్రాజెక్టులు అనాథలయ్యాయి
- నాలుగేళ్ల లో ఆంధ్రా ప్రాజెక్టుకు నీళ్లు పోతే 40 ఏళ్లైనా పూర్తికాని తెలంగాణ ప్రాజెక్టులు
- నీటివృథాను అరికట్టి కింది రైతులకు సహకరించాలి
- పనులను ఆపడం ఎవరి తరం కాదు
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి : దేశంలోనే 24 గంటల నిరంతర కరెంట్ సరఫరా అమోఘంగా నిలిచిందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని మోజర్ల గ్రామంలో పల్లెబస కార్యక్రమం నిర్వహించిన అనంతరం మంగళవారం ఉదయం గ్రామంలో పర్యటించి రైతులు, గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రైతులను భూజాన మోస్తు వారికి అండగా నిలుస్తూ రైతు బాగుకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నాడన్నారు. అదే విధంగా రైతులకు జనవరి 1వ తేదీ నుంచి 24 గంటల కరెంట్‌ను ఇస్తున్న ఘనత దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. భీమా ప్రాజెక్టు శంకర సము ద్రం కుడి కాల్వ ప్యాకేజ్ 19 నుంచి కొత్తకోట, పెద్దమందడి, అడ్డాకల్ మండలాలకు దాదాపు 10 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు గత సంవత్సరం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ఐడీసీ వారితో మాట్లాడి 10 మోటర్ల ద్వారా ప్యాకేజ్ 19 కాలువకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు. గత సంవత్సరం నీరు పూర్తి స్థాయిలో అందలేదని ప్రస్తుతం ఈ సంవత్సరం ఇప్పటికే కొత్తకోట మండలం అన్ని చెరువులు , కుంటలు నింపు కుని మోజర్ల ఊర చెరువును కూడా నింపడం జరిగిందని ఆయన అన్నారు. దాదాపు 6, 7 సంవత్సరాల కిందట నీరు ఇవ్వాల్సి ఉండగా శంకర సముద్రం కట్ట నిర్మాణం పూర్తికాకపోవడం, కానాయపల్లి నిర్వాసితులు ఇండ్లు ఖాళీ చేయకపోవడం పనులలో ఆలస్యం జరిగిందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని మోటర్లను ఏర్పాటు చేసి నీరు అందించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా శంకరసముద్రం ఎడమ కాలువ ప్యాకేజ్ 27కు కూడా రెండు సంవత్సరాల కిందటనే రింగ్‌బండ్ వేసి కాలువకు పూర్తి స్థాయిలో నీరు ఇస్తున్నామన్నారు. ఈ కాలువ కింద కొత్తకోట, వనపర్తి, పెబ్బేర్, పాన్‌గల్, వీపనగండ్ల మండలాల్లో 50వేల ఎకరాలకు నాలుగు పంటలకు నీరు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మోజర్ల గ్రా మానికి శంకరసముద్రం నీరు రావడం వల్ల బీడుగా ఉన్న భూములు సాగులోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్యాకేజ్–19లో అంతర్భాగమైన డీ–8 కాలువ ద్వారా మోజర్ల శివారులో మరో 200 ఎకరాలకు సాగునీరు వస్తుందని దీనికోసం గతంలోనే భూ సేకరణ పూర్తయిందన్నారు. డీ–8 కాలువ పనులను తక్షణమే మొదలు పెట్టి పాత కాంట్రాక్టర్ల నుంచి పనులకు సంబంధించిన టెండర్లను తొలగించి కొత్తగా టెండర్లను పిలిచేందుకు ఎస్‌ఈతో మాట్లాడడం జరిగిందన్నారు. డీ–8 కాలువను పూర్తి చేసుకుంటే మరో 200 ల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. అదేవిధంగా ప్యాకేజ్–19 కాలువ సామార్థ్యం కూడా పెంచే అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్యాకేజ్–19 కాలువ నుంచి కొత్తకోట, పెద్దమందడి, అడ్డాకల్ మండలాలకు సాగు నీరు పోవాల్సి ఉందని కాలువ మొదట ఉన్న రైతులు నీటివృథాను అరికట్టి కాలువ వెంట ఉన్న కింది రైతులకు సహకరించాలని ఆయన కోరారు.

అన్ని గ్రామాలకు సాగునీరు

వచ్చే వానాకాలం నాటికి పెద్దమందడి మండలంలో ఉన్న అన్ని గ్రామా లకు సాగునీరు ఇస్తామన్నారు. ప్రస్తుతం బుద్దారం కుడికాలువకు సంబంధించి కొంతమంది కుట్రదారులతో కోర్టులో కేసులు వేయించి అడ్డుప డ్డారని వాటన్నింటిని అధిగమించి త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. ఆ పనులను అపడం వారి తాతల తరం కాదన్నారు. సమైక్య రాష్ట్రంలో పాలమూరు ప్రాజెక్టు లు అనాథలయ్యాయన్నారు. కాలువల డిజైన్లు సక్రమంగా లేక దశాబ్దాలుగా భూ సేకరణ జరుగకపోవడం సమైక్య పాలనకు నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి సంవత్సరం నుంచే తెలంగాణలోని ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి కేసీఆర్ నీరందిస్తుంటే ఈ ప్రాజెక్టులను మా ఆయాంలో మొదలు పెట్టి నం అనడం సిగ్గుచేటన్నారు. మీ ఆయాం లో ప్రాజెక్టులు మొదలు పెడితే నాలు గేళ్ల లో ఆంధ్రా ప్రాజెక్టులకు నీరెలా పో యా యని, 40 ఏళ్లైనా తెలంగాణ ప్రాజె క్టుల కు నీరెందుకు రాలేదని ఆయన ప్ర శ్నించారు. అనంతరం భీమా నీటితో నిం డి మోజర్ల ఊరచెరువును, కాలువలను ఆయన పరిశీలించారు. అదేవిధంగా పంటలు వరి, కందిపంటలను ఆయన పరిశీలించారు. అనంతరం మోజర్లలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు టీకాల కార్యక్రమంలో ఆయన పాల్గొని పశువులకు టీకాలు వేసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సమన్వయకర్త జగదీశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మెగారెడ్డి, ఎంపీపీ దయాకర్, జడ్పీటీసీ వేణుగోపాలకృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కుమార్ యా దవ్, ఎంపీటీసీ సత్యారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు శివశంకర్, రామకృష్ణారెడ్డి, నాగన్న, జగదీశ్వర్‌రెడ్డి, సేనాపతి, నాగరా జు, రామేశ్వర్‌రెడ్డి, వేణు, జూనియర్ పశువైద్యాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్యాకేజ్-19 కాలువను పరిశీలిస్తున్న నిరంజన్‌రెడ్డి



జర్నలిస్టును సన్మానిస్తున్న కలెక్టర్ శ్వేతా మహంతి

అభివృద్ధి నిరంతర ప్రక్రియ..

- సమష్టి కృషితోనే సత్ఫలితాలు
- ప్రజాస్వామ్యంలో పాత్రికేయులది ప్రధానపాత్ర
- కలెక్టర్ శ్వేతా మహంతి
- జర్నలిస్టుల సమక్షంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసిన కలెక్టర్

వనపర్తి కలెక్టరేట్: అభివృద్ధి అన్నది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ శ్వేతా మహంతి అన్నారు. సమష్టి కృషి ద్వారానే జిల్లాలో అభివృద్ధి పథకాల ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ చెప్పారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశపు హాలులో డీపీఆర్‌వో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టుల సమక్షంలో నూతన సంవత్సరంను పురస్కరించుకొని కలెక్టర్ కేక్‌ను కట్ చేశారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా జిల్లాలోని శ్రీరంగాపురంలో ఇటీవల జరిగిన జిల్లా సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన పలువురు జర్నలిస్టులను, ఫోటో జర్నలిస్టులను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త జిల్లాలు ఏర్పాటై ఏడాది పూర్తి అయిందన్నారు. అయితే, పూర్తిగా వెనకబడ్డ ప్రాంతంలో ఒక్క ఏడాదిలోనే పూర్తి స్థాయి అభివృద్ధి జరగడం సాధ్యం కాదన్నారు. 2017 సంవత్సరం గొప్ప అనుభవాలను నేర్పిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశామన్నారు. ఇంకాను కొన్ని పథకాల్లో వేగం పెంచాల్సి ఉందన్నారు. జిల్లా అధికారుల సమష్టి కృషి వల్ల జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. గడిచిన ఏడాదిలో అనుభవాలను పరిగణలోకి తీసుకుని 2018 సంవత్సరంలో మరింత అభివృద్ధి లక్ష్యంతో పని చేస్తామన్నారు. అభివృద్ధిలో పాలుపంచుకుని ప్రజలకు పత్రికలు అండగా నిలవాలని, పాత్రికేయులు సమాజాభివృద్ధికి తమవంతు పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. డీఆర్‌వో చంద్రయ్య మాట్లాడుతూ జిల్లా సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయడంలో పాత్రికేయుల పాత్ర ప్రధానంగా ఉందన్నారు. కార్యక్రమాలకు వారం రోజుల ముందు నుంచి వివిధ రూపాల్లో ప్రజలకు సమాచారాన్ని చేరవేసి కార్యక్రమాలను రక్తికట్టించారన్నారు. 2018ని కూడా అభివృద్ధి స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామన్నారు. జిల్లాలో పాత్రికేయులంతా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలందరికి చేర్చడంలో సఫలీకృతులయ్యారన్నారు. ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో జిల్లా సమగ్రాభివృద్ధికి ఐకమత్యంతో పని చేయాలని వెంకటేశ్వర్లు కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మల్యాల బాలస్వామి, పోలిశెట్టి బాలకృష్ణ, పౌర్ణారెడ్డి, మధు గౌడ్, రవీందర్ రెడ్డి, యాదగిరి, రాము, జానయ్య, యాకుబ్, వహీద్, శ్రీనివాసరావు, కృష్ణయ్య, ప్రశాంత్, ఫోటో జర్నలిస్టులు వినోద్ సాగర్, యాదిరెడ్డి, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం 24గంటల విద్యుత్ సరఫరా

-జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్

మహబూబ్‌నగర్ రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ అందించడం దేశానికే ఆదర్శంగా నిలి చిందని జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో సీఎం ఆమలు చేస్తున్నారన్నా రు. ఉచిత కరెంట్ రైతులకు వరం లాంటిదన్నారు. రైతు ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అనాడు ఎన్నికల ముందు చేబితే ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయన్నారు. కాని సీఎం పట్టుదలతో తాను ప్రజలకిచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. రైతు బాగుంటునే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన కేసీఆర్ ప్రాజేక్టుల కట్టెందుకు ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు కోర్టులకు ఎక్కి అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. పరిణామలను ప్రజలు నిరంతరం గమనిస్తున్నారన్నారు. కులవృత్తులకు చేయూత నిచ్చేందుకు గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. చెరువులలో చేప పిల్లలను వదలడమే కాకుండా వాటి పరిరక్షణ సోసైటీలకు అప్పగించి వారి ఉన్నతికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లు గడుస్తున్న గత పాలకులు చేయని అభివృద్ధిని కేవలం మూడున్నర ఏళ్లలో టీఆర్‌ఎస్ ప్రభు త్వం చేపట్టిందన్నారు. అ న్ని వర్గాల ప్రజలకు ప్ర భుత్వ ఫలాలు అందించడ మే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ జడ్పీటీసీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్

20న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20న నిర్వ హించడానికి నిర్ణయించినట్లు జిల్లాపరిషత్ ముఖ్య కార్య నిర్వా హకుడు కొమురయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని జడ్పీటీ సీలు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు హాజరవుతారన్నారు. అన్ని జిల్లాల అధికారులు తమ శాఖల పూర్తిస్థాయి ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆయన కోరారు.